




www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM


## విమాన విడిభాగాల తయారీ హబ్‌గా భారత్!




SATURDAY 31TH JANUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 300 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 31 జనవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 300 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI




# వనమంతా జనమై..

**మేడారానికి అనూహ్యంగా పోటెత్తిన భక్తులు.. క్యూలైన్ల వద్ద అదుపు తప్పిన పరిస్థితి**

**రద్దీ నియంత్రణకు లాఠీలకు పనిచెప్పిన పోలీసులు**

**వీఐపీల తాకిడి పెరగడంతో ఇబ్బందిపడ్డ భక్తులు**

**జనజాతరను తలపించిన బస్టాండ్ ప్రాంగణం**

**తల్లులను దర్శించుకున్న గవర్నర్, మీనాక్షి నటరాజన్**

**ట్రాఫిక్ సమస్యలు.. 15 కి.మీ మేర నిలిచిన వాహనాలు**

మేడారం, జనవరి 30:

సాధారణంగా మేడారం మహాజాతరలో ఎప్పుడూ రెండోరోజే భక్తుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. సమ్మక్క గద్దె చేరిన 24 గంటల తర్వాత జాతర పలుచబడుతుంది. ఈసారి అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది. మూడోరోజు భక్తులు వరదలా పోటెత్తారు. ఫలితంగా శుక్రవారం జాతరలో పరిస్థితి ఒక్కసారిగా అదుపు తప్పింది. జాతర ప్రాంగణమంతా అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. జంపన్నవాగు, బస్టాండ్ ప్రాంగణం ఇలా ఎక్కడ చూసినా ఇసుకేస్తే రాలనంతగా భక్తజనం కనిపించారు. ప్రత్యేకించి క్యూలైన్ల వద్ద భక్తులను నియంత్రించడం పోలీసులకు సవాలుగా పరిణమించింది. గద్దెల వద్ద వెళ్లే అన్ని ప్రధాన ద్వారాల వద్ద భక్తులు కిక్కిరిసిపోవడంతో లోపలివారు బయటకు రాలేని పరిస్థితి..



# హైదరాబాద్‌లోనే విచారణ!



**ఇల్లా, పోలీస్ స్టేషనా మీరే తేల్చుకోండి**

**ఎర్రవల్లికి పోలీసులు రావడం కుదరదు**

**ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణ**

**ఎక్కడికొస్తారో చెప్పాలని కేసీఆర్‌కు సిట్ నోటీస్**

**బంజారాహిల్స్ నందినగర్ ఇంటికి పోలీసులు**

**ఎవరూ లేకపోవడంతో గోడకు నోటీసులు**


**ఎర్రవల్లిలో కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్‌రావు భేటీ**

**కోర్టుకు వెళ్లే అవకాశాలపైనా నేతల చర్చ**

**స్టేషన్‌కు వెళ్తేనే లబ్ధి అంటున్న పార్టీ వర్గాలు**

హైదరాబాద్, జనవరి 30: ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్‌లోనే విచారణకు రావాలని సిట్ స్పష్టం చేసింది. ఈ కేసులో విచారణ హైదరాబాద్‌లోనే జరుగుతోందని, కేసు హైదరాబాద్ పరిధిలోదని గుర్తు చేసింది. ఈ నేపథ్యంలో ఆయన్ను ఎర్రవల్లి ఫామ్‌హౌ?స లో విచారించడం కుదరదని తేల్చిచెప్పింది. ఫిబ్రవరి ఒకటిన ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు ఆయన్ను విచారిస్తామని తెలిపింది. బంజారాహిల్స్ నందినగర్ ఇంట్లో కానీ, జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో కానీ అందుబాటులో ఉండాలని బీఆర్ఎస్ అధినేతను కోరింది. రెండింటిలో ఎక్కడ అందుబాటులో ఉంటారో తమకు సమాచారం ఇవ్వాలంటూ కేసీఆర్‌కు మరోసారి నోటీసులు జారీ చేసింది. శుక్రవారం రాత్రి 9 గంటలకు సిట్ బృందం నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లి అక్కడి సిబ్బందికి నోటీసులు అందించే ప్రయత్నం చేశారు. అయితే సిబ్బంది ఎవరూ అందుబాటులోకి రాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఇంటి గోడకు నోటీసును అంటించారు. “

# 26 కులాలకు బీసీ రిజర్వేషన్లు రద్దు




తెలంగాణ ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. రెడ్డి గాండ్ల సహా మరో 26 ఇతర వెనుకబడిన తరగతుల (దీజ) కులాలను ఆ జాబితా నుంచి తొలగించింది. ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఈ సామాజిక వర్గాల వారు బీసీ (దీజ) రిజర్వేషన్ల కింద పోటీ చేసే అవకాశాన్ని నిలిపివేస్తూ తెలంగాణ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలతో రిజర్వేషన్ల దుర్వినియోగాన్ని అరికట్టడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశం.

: 26 కులాలకు దీజ రిజర్వేషన్లు రద్దు

దీజ తీవంవతీఙ్ఖఅశీఅం ఝఅషవశ్రీశ్రీవస టశీతీ 26 ఝఱర్‌వం

బీసీ హోదాను రద్దు చేస్తూ నిర్ణయం

కొంతమంది అర్హత లేని వారు (ు+) బీసీ సర్టిఫికెట్లను సులభంగా పొంది, రిజర్వేషన్ ప్రయోజనాలను అక్రమంగా వాడుకుంటున్నారని ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో, రెడ్డి గాండ్ల కులానికి చెందిన వారికి బీసీ–బి (దీజ–దీ) సర్టిఫికెట్లు జారీ చేయడాన్ని వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. గత పదేళ్లుగా నాలుగు జిల్లాల్లో ఈ కులానికి చెందిన వారికి బీసీ సర్టిఫికెట్లు జారీ చేసేవారు.




గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం (జనవరి 31) ఉదయం 6.30 గంటల సమయంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,69,190గా ఉంది. నిన్నటితో పోలిస్తే ధర రూ.9,650 మేర తగ్గింది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల ఆర్నమెంటల్ పసిడి ధర కూడా రూ.8,850 మేర తగ్గి రూ.1,55,100కు దిగొచ్చింది. చెన్నైలో 24 క్యారెట్ బంగారం ధర అత్యధికంగా రూ.1,72,900 వద్ద కొనసాగుతోంది. ముంబైలో 24 క్యారెట్ పసిడి రూ.1,69,100 వద్ద ట్రేడవుతోంది.

ఇక హైదరాబాద్‌లో నిన్న (శుక్రవారం) వెండి ధరలో రూ.20 వేల మేర కోతపడింది. ప్రస్తుతం కిలో వెండి రూ.4,05,000 వద్ద ట్రేడవుతోంది. ముంబై, ఢిల్లీ నగరాల్లో కిలో వెండి రూ.3,94,900గా ఉంది.

అంతర్జాతీయంగా కూడా గోల్డ్, సిల్వర్ రేట్స్ భారీగా పతనమయ్యాయి. ఔన్స్ (31.10 గ్రాములు) 24 క్యారెట్ బంగారం ప్రస్తుతం 4,888 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇక ఔన్స్ వెండి 98 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

గమనిక: పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవాలని సూచన.

# విమాన విడిభాగాల తయారీ హబ్‌గా భారత్!

అదరగొట్టిన వింగ్స్ ఇండియా ప్రదర్శన

హైదరాబాద్ సిటీ, జనవరి 30: విమాన విడిభాగాల తయారీ రంగంలో భారతదేశం ప్రపంచానికే హబ్‌గా మారేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వింగ్స్ ఇండియా-2026 ప్రదర్శనకు హాజరైన ఆ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. విమాన విడిభాగాల రంగంలో ఉన్న విస్తృత అవకాశాలను ఈ ప్రదర్శన చూపెట్టిందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయంలో జరుగుతున్న వింగ్స్ ఇండియా-2026 ప్రదర్శనలో పదుల సంఖ్య లో కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి. హైదరాబాద్‌తో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పలు చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఈ కార్యక్రమంలో భాగమయ్యాయి. భారతదేశంలో తయారయ్యే విమాన భాగాలకు యూరప్, అమెరికా తదితర దేశాల్లో మంచి డిమాండ్ ఉందని ప్రదర్శనలో పాల్గొన్న కంపెనీల ప్రతినిధులు పేర్కొన్నారు. విమాన తయారీ, విడి భాగాల ఉత్పత్తి రంగాల్లో పెట్టుబడులకు ఇదే సరైన సమయమని అభిప్రాయపడ్డారు. కాగా, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భారతీయ కంపెనీలు తయారు చేసిన ఉత్పత్తులకు ఈ ప్రదర్శన ద్వారా అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మంచి స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు.

విమాన విన్యాసాలు.. ఉషా ఉతుప్ సంగీత ఝరి

వింగ్స్ ఇండియా ప్రదర్శనకు శుక్రవారం హాజరైన సందర్శకులు విమాన విన్యాసాలను చూసి వారెవ్వా అనుకోవడమే కాక సంప్రదాయ, సంగీత హోరులో ఉత్సాహంగా గడిపారు. ఎయిర్ ఇండియా సంస్థ 'ఎక్స్ ప్లోర్ మోర్... ఎక్స్‌ప్రెస్ మోర్' పేరుతో నిర్వహించిన సంగీత కచేరి సందర్శకుల్లో జోష్‌ను తెచ్చింది. ప్రముఖ గాయని ఉషా ఉతుప్ పాడిన పాటలకు సందర్శకులు కేరింతలు కొట్టారు. మధ్యలో వెస్ట్రన్ మ్యూజిక్ బ్యాండ్ ఇచ్చిన ప్రదర్శనతో మైమరిచిపోయారు

# వనమంతా జనమై..

అలాగే బయటి వారు లోపలికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇది తొక్కిసలాటకు దారితీసింది. మహిళలు, పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. లైన్లలో ఊపిరాడక చిన్నారులు గుక్కపెట్టి ఏడ్చారు. ఓ చిన్నారి స్పృహ తప్పి పడిపోయింది. క్యూలైన్‌లో నిల్చున్నవారికి తాగేందుకు నీళ్లు లేక వారి గొంతులు దప్పికతో తడారిపోయాయి. కొందరు అస్వస్థతకు గురయ్యారు. గద్దెల వద్ద కొబ్బరి కాయలు, బెల్లం బుట్టలు తగిలి పలువురికి గాయాలయ్యాయి. రద్దీని నియంత్రించడానికి పోలీసులు పలుమార్లు లాఠీలకు పనిచెప్పారు. ఒకదశలో రద్దీని తగ్గించేందుకు వీఐపీల క్యూలైన్లలోకి సాధారణ భక్తులను అనుమతించారు. అయితే సాధారణ క్యూలైన్లో నిల్చున్నవారంతా వీఐపీ క్యూలైన్ల వైపు పరుగులు తీయడంతో గందరగోళం నెలకొంది. పోలీసులు గద్దెల వద్దకు చేరుకోవడానికి ఐరన్ గ్రిల్స్‌ను దూకాల్సివచ్చింది. గద్దెలను దర్శించుకున్న భక్తులు తిరుగుముఖం పట్టడంతో మేడారంలో ఆర్టీసీ తాత్కాలిక బస్టాండ్ జనంతో కిక్కిరిసిపోయింది. సరిపడా బస్సులు లేకపోవడంతో భక్తులంతా అక్కడే తిష్టవేయడంతో జాతరంతా బస్టాండ్‌కు మారినట్లయింది. మూడోరోజు శుక్రవారం కూడా భక్తులు జోరుగా మొక్కులు సమర్పించుకున్నారు. తల్లుల దర్శనాలు నిరంతరాయంగా కొనసాగాయి. దర్శనానికి మూడు నుంచి నాలుగు గంటలు పట్టింది. ట్రాన్స్‌జెండర్లలో కొందరు ఎంతసేపు వేచి ఉన్నా దర్శనం కాకపోవడంతో సహనం నశించి ప్రధాన గేట్ ఎక్కి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. భక్తుల తాకిడి పెరగడంతో పలుచోట్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి.

కొండా సురేఖ నృత్యం

జాతరకు వచ్చిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శుక్రవారం తల్లులను దర్శించుకున్నారు. గద్దెల ప్రధాన గేట్ వద్ద మంత్రి సీతక్క సురేఖకు స్వాగతం పలికారు. గద్దెల వద్దకు తోడ్కొని పోయి దర్శనం చేయించారు. అనంతరం సురేఖ పోలీసు కంట్రోల్ రూం ప్రాంగణంలో కోయ కళాకారుల నృత్య ప్రదర్శనను తిలకించారు. వారితో కలిసి గుస్సాడి నృత్యంలో పాల్గొన్నారు. సరదాగా స్టెప్పులు వేశారు.

పెరిగిన వీఐపీల తాకిడి

వీఐపీల తాకిడి శుక్రవారం పెరిగింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మేడారాన్ని సందర్శించారు. ప్రత్యేక హెలికాప్టర్‌లో మేడారం హెలిప్యాడ్‌లో దిగారు. ఆయనకు మంత్రి సీతక్క, కలెక్టర్ టీఎస్ దివాకర్ స్వాగతం పలికారు. గవర్నర్ నిలువెత్తు బంగారాన్ని సమర్పించి.. తల్లులను దర్శించుకున్నారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, రాష్ట్ర జైళ్లశాఖ డీజీ సౌమ్యా మిశ్రా, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, సినీ హాస్య నటుడు శివారెడ్డి దంపతులు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, ఆర్టీసీ ఎండీ. వై.నాగిరెడ్డి.. వనదేవతలను దర్శించుకున్నారు.

# ఎస్సై దీకొండ రమేష్ కుటుంబ సభ్యులకు సన్మానం





ఓదెల/ పెద్దపల్లి జనవరి 30
(అక్షరం న్యూస్)
గత మూడు రోజుల నుండి కొలనూరు సమ్మక్క సారలమ్మ జాతరలో తానే ఒక సైన్యం ఒంటి చేతితోటి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని తానై. గురువారం సమ్మక్క తల్లి గద్దెలపై రాగానే ఉత్సవ కమిటీ నిర్ణయించిన వాలంటీర్లు కూడా చేతులెత్తేయడంతో అతడే ఒక సైన్యం లాగా పనిచేస్తూ తప్పిపోయిన భక్తులను బంధువుల చెంతకు చేరే దాకా తాను చేయని పని లేకుండా ఎంతో కష్టపడి జాతర సజావుగా సాగేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ వాహనాల విషయంలో వాహనాల పార్కింగ్ విషయంలో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ సురక్షితంగా భక్తులు తల్లుల గద్దెకు చేరుకొని మొక్కులు చెల్లించుకునే విధంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటూ జాతర కార్యక్రమాన్ని మహోత్తరంగా జరిగేందుకు ఎంతో కృషి చేసిన స్థానిక ఎస్సై దీకొండ రమేష్ ను ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతగా ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వాస్తవంగా జాతర అంటేనే కొంచెం ఇబ్బంది కలిగే వ్యవస్థ దానిని లెక్కచేయకుండా అలుపెరుగనికుండా ఎన్ని అడ్డంకులు ఎదురైనా అన్నిటిని చక్కదిద్దుకుంటూ మంచి ప్రశాంత వాతావరణంలో జాతర జరిగేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకుని భక్తుల మనోభావాలు కూడా ఎక్కడ దెబ్బతినకుండా కాపాడినటువంటి వ్యక్తి ఎస్సై దీకొండ రమేష్ అని కొని ఆడారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సామశంకర్ ఢిల్లీ గోపు నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తో పాటు గుండేటి ఐలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# వర్ధన్నపేట మున్సిపల్ గెలుపే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం...

### నామినేషన్ ప్రక్రియ పరిశీలించిన డిసిసి అధ్యక్షుడు ఆయూబ్.

వరంగల్ జిల్లా / వర్ధన్నపేట / జనవరి 30 / అక్షరం న్యూస్ -:
వర్ధన్నపేట పట్టణంలోని మున్సిపల్ ఎన్నికల కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను వరంగల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ నిర్ణయించిన మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులకు నామినేషన్ పత్రాలను అందజేస్తూ, కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించేందుకు దిశానిర్దేశం చేశారు. డిసిసి అధ్యక్షుడు ఆయూబ్ మాట్లాడుతూ, వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులు పార్టీ కార్యకర్తలందరినీ కలుపుకొని సమిష్టిగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఐక్యతతో ముందుకు సాగితే మున్సిపాలిటీ చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు, మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైస సురేష్‌తో పాటు యూత్ అధ్యక్షుడు భాను ప్రసాద్, మైనారిటీ నాయకులు మహమ్మద్ కమలుద్దీన్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఢిల్లీలో గణతంత్ర వేడుకల్లో పాలమూరు ఒగ్గు డోలు సాంస్కృతిక వైభవం

**కొల్లాపూర్ జనవరి 30**

ఢిల్లీలో వేదిక పైన నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తెలంగాణ సంప్రదాయ కళారూపం ఒగ్గు డోలు ప్రదర్శనతో పలువురి ప్రశంసలు అందుకున్న వారిలో ఒకరు కొల్లాపూర్ వాసి శివరాజ్ ఢిల్లీలో తెలంగాణ సాంస్కృతి ఆచారాల ప్రతిభను చాటారు. కొల్లాపూర్ పీజీ కళాశాల విద్యార్థి ఒగ్గు కళాకారుడు శివరాజ్ ని శుక్రవారం రోజు పాలమూరు యూనివర్సిటీ అధికారులు శాలువతో సన్మానించి కాలేజీ తరఫున ఢిల్లీలో మన పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన విద్యార్థికి యూనివర్సిటీ అధ్యాపకులు సిబ్బంది అభినందించారు.
ఢిల్లీ గణతంత్ర వేడుకల్లో ఒగ్గు డోలు ప్రదర్శనను విజయవంతంగా నిర్వహించి తిరిగివచ్చిన శివరాజ్ ని అనంతరం పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ , రిజిస్టార్ ప్రొఫెసర్ పి.రమేష్ బాబు,ప్రిన్సిపాల్ డా౹౹ఎమార్కుపోలోనియస్ కళాకారుడు శివరాజ్ ని ప్రత్యేకంగా యూనివర్సిటీ తరపున అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాతీయ వేదికపై తెలంగాణ సంస్కృతి జానపద కళలకు శివరాజ్ ప్రాణం పోసి గుర్తింపు తీసుకురావడం గర్వకారణమని తెలిపారు. ఒగ్గు డోలు ప్రదర్శన ద్వారా తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను దేశవ్యాప్తంగా పరిచయం చేయడంలో ఈ ప్రదర్శన కీలక పాత్ర పోషించిందని వారు ప్రశంసించారు భవిష్యత్తులో ఇలాంటి మరిన్నిజాతీయ,అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శనలు ఇవ్వాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లోనే విచారణ!

పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో 2024లో క్రైం నె ంబర్ 243 కింద నమోదైన కేసు విచారణలో భాగంగా మీకు అందచేసిన నోటీసుకు మీరు పంపించిన జవాబు పరిశీలించాం.

ఎన్నికల అఫిడవిట్‌లోనూ, అసెంబ్లీ కార్యాలయం రికార్డుల్లోనూ గజ్వేల్ ఎమ్మెల్యేగా మీరు పేర్కొన్న నందినగర్ ఇంటి చిరునామాకే నోటీసు పంపించాం. మీరు ఎర్రవెల్లికి రమ్మని కోరినప్పటికీఅది సాధ్యం కాదు. కేసు విచారణ పరిధి దృష్ట్యా మీరు అధికారికంగా రికార్డుల్లో పేర్కొన్న నందినగర్ నివాసంలోనే విచారిస్తాం" అని నోటీసులో పేర్కొన్నారు. చట్టపరంగా అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే ఈ నోటీసు జారీ చేస్తున్నామని తెలిపారు. కేసు విచారణలో అనేక ముఖ్యమైన ఎలక్ష?ట్రనిక్ ఆధారాలు, రికార్డులు ఉన్నాయని, ఇందులోని అత్యంత ముఖ్యమైన సమాచారం ఉందని, వీటిని తీసుకుని ఎర్రవెల్లికి రావడం సాధ్యం కాదని చెప్పారు. నందినగర్ నివాసంలోనే విచారణకు సిద్ధంగా ఉండాలని సిట్‌కు నేతృత్వం వహిస్తున్న ఏసీపీ వెంకటగిరి సూచించారు. సిట్ జారీ చేసిన నోటీసుపై కేసీఆర్ స్పందిస్తూ, తాను ప్రస్తుతం నందినగర్ నివాసంలో ఉండటం లేదని, ఎర్రవెల్లిలో ఉంటున్నానని తెలిపారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 160 కింద సాక్షిగా విచారణకు రమ్మని సిట్ పంపిన నోటీసులో హైదరాబాద్‌లో తను కోరుకున్న చోట విచారణకు రమ్మని పేర్కొన్న విషయాన్ని ప్రస్తావిస్తూ కేసీఆర్ గురువారం సిట్ చీఫ్‌కు లేఖ రాశారు. ప్రస్తుతం తాను నివసిస్తున్న ఎర్రవెల్లిలోనే విచారించాలని అందులో కోరారు. ఈ లేఖపై సిట్ అధికారులు శుక్రవారం న్యాయ సలహా తీసుకున్నారు. మరో నోటీసు జారీ చేయాలని నిర్ణయించారు. కేసీఆర్ కోరుకుంటున్నట్లు ఎర్రవెల్లిలో విచారణ చేయాల్సిన అవసరం లేదని, కేసు పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో నమోదైనందున దర్యాప్తు అధికారి హైదరాబాద్ పరిధిలోనే విచారణ సాగించాలని న్యాయనిపుణులు సూచించారు. ఆ మేరకు నందినగర్ నివాసం దగ్గర నోటీసు అంటించారు.

దాంతో ఎర్రవెల్లిలో విచారించాలన్న కేసీఆర్ విజ్ఞప్తిని తిరస్కరించినట్లు అయ్యింది. సిట్ తాజా నోటీసుకు బీఆర్ఎస్ లీగల్ టీంతో చర్చించిన తర్వాత కేసీఆర్ సమాధానం ఇవ్వనున్నారు. సీఆర్‌పీసీ సెక్షన్ 160 ప్రకారం 65 ఏళ్లు దాటిన వారిని విచారించాల్సిన పరిస్థితులు ఉంటే వారు కోరుకున్న ప్రదేశానికి దర్యాప్తు అధికారి రావాల్సి ఉంటుందని, ఇందుకు పరిధులు ఏమీ ఉండవని కేసీఆర్ న్యాయ బృందం సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. దీనిపై ఏం చేయాలనే విషయమై కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌లు ఇప్పటికే ఒక నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. ఎర్రవల్లి ఫామ్‌హచి?సలో ముగ్గురూ సుదీర్ఘంగా సమావేశమయ్యారు. గతంలో కోర్టు తీర్పులను ప్రస్తావిస్తూ సిట్‌కు లేఖ రాయాలని భావిస్తున్నట్లు సమాచారం. అవసరమైతే కోర్టును ఆశ్రయించాలనే ఆలోచనలో బీఆర్ఎస్ ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే, కాళేశ్వరం విచారణ సమయంలో కేసీఆర్ స్వయంగా రావడం వల్ల పార్టీకి మేలు జరిగిందని, మున్సిపల్ ఎన్నికల సమయంలో కేసీఆర్ ఈ కేసులో జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌కు వస్తే రాజకీయంగా మేలే జరుగుతుందని బీఆర్ఎ?సలో చర్చ జరుగుతోంది. ఇవన్నీ బేరీజు వేసుకొని శనివారం కేసీఆర్ సమాధానం ఇస్తారని సమాచారం. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ విచారణ అత్యంత కీలకంగా మారనున్న క్రమంలో సిట్ అధికారులు ప్రతి విషయాన్ని ఒకట

## తాళం వేసి వున్న ఇంట్లో మంటలతో ఇళ్ళు దగ్ధం



**చొప్పదండి /కరీంనగర్,జనవరి 30 (అక్షరం న్యూస్ )**
చొప్పదండి పట్టణం లోని 12 వ వార్డు కి చెందిన బోడిగే వెంకన్న కుటుంబంతో కలిసి చొప్పదండి లోని సమ్మక్క సారక్క జాతరకు వెళ్లగా మధ్యాన్నం 12 గంటల సమయంలో తాళం వేసి ఉన్న ఇంటి లోపల మంటలు అంటుకొని ఇల్లంతా వ్యాపించగా చుట్టుపక్కల వారు వచ్చి అతనికి తెలియచేసి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు.
స్థానిక పోలీసులు, కరీంనగర్ నుండి అగ్నిమాపక వాహనం పిలిపించి తర్వాత మంటలు పూర్తిగా అర్పించారు.బాధితుడు వెంకన్న పిర్యాదు మేరకు కేస్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని చొప్పదండి పోలీసులు తెలిపారు.

## మర్లవాడ లోని ఇంట్లో దొంగతనం

**చొప్పదండి /కరీంనగర్,జనవరి 30 (అక్షరం న్యూస్)**
చొప్పదండి పట్టణములోని మర్లవాడకి చెందిన అమరగొండ బీరయ్య నిన్న రాత్రి చొప్పదండి లోని సమ్మక్క సారక్క జాతరకు కుటుంబంతో కలిసి వెళ్లి రాత్రి అక్కడే ఉన్నారు.
శుక్రవారం రోజు తెల్లవారుజామున ఇంటికి తిరిగి వచ్చి చూడగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి అతని ఇంటి తలుపులు పగులగొట్టి బీరువాలో 28 గ్రాముల బంగారు ఆభరణాలు, 150 గ్రాముల వెండి పట్టా గొలుసులు దొంగిలించుకొని వెళ్లారని,
అతని పిర్యాదు మేరకు కేస్ నమోదు చేసామని,క్లూస్ టీం వచ్చి వేలిముద్రలు సేకరించారని చొప్పదండి పోలీసులు తెలిపారు.నిందితులను పట్టుకోడానికి ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

## గోదావరిఖని సమ్మక్క సారలమ్మ గద్దెను సందర్శించిన రామగుండం ఎమ్మెల్యే దంపతులు

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 30 పెద్దపల్లి జిల్లా అక్షరం
లిరామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ దంపతులు శుక్రవారం రాత్రి గోదావరిఖని నిర్వహించిన సమ్మక్క సారలమ్మ గద్దెల జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులతో కలసి జాతర ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో భక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు గోదావరిఖని ఏసిపి రమేష్ ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందబస్తు నిర్వహించారు. సింగరేణి కార్మికుల కుటుంబాలు కాకుండా రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు ఇందారం మంచిర్యాల ప్రజలు కూడా ఈ జాతర కు హాజరయ్యారు.



# మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్.

**వరంగల్ జిల్లా/ వర్ధన్నపేట / జనవరి 30 / అక్షరం న్యూస్ –:**
మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం వర్ధన్నపేట టౌన్ లోని మున్సిపల్ ఎన్నికల కార్యాలయంలో గాంధీజీ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ అయూబ్, మాజీ టెస్కాబ్ ఛైర్మన్ శ్రీ మార్నేనీ రవీందర్ రావు, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ శ్రీ నిమ్మాని శేఖర్ రావు మరియు పార్టీ శ్రేణులతో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..
'సత్యం, అహింస, త్యాగం అనే విలువలతో దేశ స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని ఆయన ఆలోచనలు నేటికీ కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకం. ప్రజాసేవలో నిజాయితీ, పాలనలో పారదర్శకత, సమాజంలో ఐక్యతే గాంధీజీకి ఇచ్చే నిజమైన నివాళి" అని అన్నారు.
అలాగే యువత గాంధీజీ సిద్ధాంతాలను ఆచరణలోకి తీసుకొని, కాంగ్రెస్ పార్టీ ఆశయాలకు అనుగుణంగా శాంతి––సౌభ్రాతృత్వాలతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.


ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, మొహమ్మద్ చోటే, అక్బర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

# భారీ మెజారిటీతో బీజేపీ అభ్యర్థుల విజయం ఖాయం.

**బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు.**

జగిత్యాల/మెట్‌పల్లి, జనవరి 30 (అక్షరం న్యూస్):

మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి చెందిన అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించనున్నారని, మున్సిపల్ చైర్మన్ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు ధీమా వ్యక్తం చేశారు.
శుక్రవారం పట్టణంలోని పలు వార్డులకు చెందిన బీజేపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే ముందు డాక్టర్ రఘును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించి, అక్కడకు వచ్చిన బీజేపీ అభ్యర్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.
ఈ సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ కావడంతో బీజేపీపై విశ్వాసం మరింత పెరిగిందన్నారు. అదే విశ్వాసంతో ప్రజలు బీజేపీ అభ్యర్థులను గెలిపించబోతున్నారని తెలిపారు. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించి, చైర్మన్ పదవిని కైవసం చేసుకుని మున్సిపాలిటీలో బీజేపీ జెండాను ఎగరేస్తామని స్పష్టం చేశారు.


ఈ కార్యక్రమంలో బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జి అమ్దాపూర్ రాజేష్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, బొడ్ల ఆనంద్, కొయ్యల లక్ష్మణ్, న్యాయవాది బద్దం గంగాధర్, నాయకులు బొడ్ల అనిల్, ముక్క నరేష్, జెట్టి సతీష్, భోగ త్రిలోక్, జెట్టి రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోటీ చేయద్దురా అయ్యా బిడ్డ... ఓ తల్లి యావేదన.

**మున్సిపల్ ఎన్నికల్లో పెరుగుతున్న అప్పుల భారం.**
**అయ్యా బిడ్డా... పైసలు లేవు. పోటీ చేస్తే అప్పుల పాలవుతావు. దయచేసి పోటీ చేయొద్దు..**

జగిత్యాల/జనవరి 30/అక్షరం న్యూస్:

ఇది ఏ ఒక తల్లి మాట కాదు. మున్సిపల్ ఎన్నికల వేళ వందల కుటుంబాల్లో వినిపిస్తున్న నిస్సహాయ స్వరం.
మున్సిపల్ ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగగా ఉండాల్సినవి. కానీ అవి నెమ్మదిగా అప్పుల పండుగగా మారుతున్నాయి. గెలుపు కోసం జరుగుతున్న ఖర్చు సామాన్య కుటుంబాల్ని తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తోంది.
నామినేషన్ దాఖలుతోనే ఖర్చులు మొదలవుతాయి. ప్రచారం పేరుతో బ్యానర్లు, ఫ్లెక్సీలు, వాహనాలు, భోజనాలు, సమావేశాలు... ఒక్కో వార్డులో లక్షల రూపాయలు ఖర్చవుతున్నాయి. పైగా పార్టీ ఒత్తిళ్లు, పోటీ అభ్యర్థుల ఆర్భాటం చూసి "మనమూ అంతే చేయాలి" అనే భావన అభ్యర్థుల్లో పెరుగుతోంది.
ఈ పరిస్థితుల్లో సామాన్య కుటుంబాల నుంచి పోటీ చేసే అభ్యర్థులు అప్పులు చేసి రాజకీయాల్లోకి దిగుతున్నారు. గెలిచినా అప్పుల ఊబిలో నుంచి బయటపడటం కష్టమే. ఓడిపోతే పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది. కుటుంబాల్లో కలహాలు, ఆర్థిక ఒత్తిడులు, మానసిక వేదనలు పెరుగుతున్నాయి.
అందుకే ఓ తల్లి గుండె పగిలేలా చెబుతోంది ––
"పోటీ చేయొద్దు నాయనా... అప్పులపాలు అవ్వద్దు..."
ప్రజాసేవ చేయాలనే ఆశ గొప్పదే. కానీ ప్రజాసేవ పేరు మీద కుటుంబాలను అప్పుల చెరలోకి నెట్టడం ఎంతవరకు సమంజసం? ఎన్నికల్లో ఖర్చు పరిమితులు కఠినంగా అమలు చేయాల్సిన


అవసరం ఎంతైనా ఉంది. డబ్బు కాదు, అభ్యర్థి ఆలోచన, సేవా తత్వం ముఖ్యమయ్యే వ్యవస్థ రావాలి.
లేదంటే మున్సిపల్ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పండుగగా కాక,
తల్లుల కన్నీళ్లకు కారణంగా మారే ప్రమాదం ఉంది.

# వైరా 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా యువజన నేత కట్ల సంతోష్..

**25 ఏళ్లుగా పార్టీ బలోపేతం కోసం నిరంతర కృషి..**
**పార్టీకి విధేయుడుగా, నమ్మకస్తుడిగా ప్రత్యేక గుర్తింపు..**
**వైరా ఎమ్మెల్యే, ఎంపీ గెలుపులో కీలక పాత్ర..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 30/ వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వైరా పట్టణానికి చెందిన ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్థానిక నేత
కట్ల సంతోష్ బరిలో ఉన్నారు. ఈ మేరకు ఆ పార్టీ అధినాయకత్వం అతని పేరును అధికారికంగా ఖరారు చేసింది. గత 25 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా ఉన్న ఆయనకు పార్టీ టికెట్ అధికారికంగా ప్రకటించింది.

**ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా..**
కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘమైన ఎన్ఎస్ యుఐలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2000సంవత్సరం నుండి నేటి వరకు కూడా పార్టీకి విధేయుడుగా పనిచేశారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ.. విపక్షంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారాల కృషిలో తనవంతు పాత్ర పోషించారు.

**పొంగులేటి సుధాకర్ రెడ్డి పార్టీ మారినా..**
కట్ల సంతోష్ రాజకీయ గురువు ఆనాటి కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి ముఖ్య అనుచరుడుగా పనిచేశాడు. కొన్ని కారణాలవల్ల ఆయన వేరే పార్టీలోకి వెళ్లినప్పటికీ సంతోష్ మాత్రం కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీకి నమ్మకస్తుడిగా, విధేయుడుగా ఉన్నారు.

**బీఆర్ఎస్ హయాంలో అనేక కేసులు..**



బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న రెండు దఫాల్లో సంతోష్ పై అనేక కేసుల్లో ఇరికించారు. కాంగ్రెస్ పార్టీ పిలుపులో భాగంగా అనేక ఆందోళన, ధర్నాలు, పోరాటాలు చేసినప్పుడు ఆయనపై పోలీస్ స్టేషన్ లో కేసులు పెట్టిన సందర్భాలు అనేకం ఉన్నాయి. వాటన్నిటిని లెక్కచేయకుండా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన గలాన్ని వినిపించారు.

**ఎమ్మెల్యే రాందాస్, ఎంపీ గెలుపులో కీలక పాత్ర...**
వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఖమ్మం ఎంపీ రామ్ సహాయం రఘురాంరెడ్డి గెలుపులో ఆయన వైరాలో కీలక భూమిక పోషించారు. పార్టీ గెలుపు కోసం ప్రజలతో నిరంతరం మమేకమవుతూ తనదైన శైలిలో కార్యకర్తలను, నాయకులను వెంట తిప్పుకొని విస్తృత ప్రచారం చేశారు. స్థానికుడిగా ఈ ప్రాంత ప్రజల అందరికీ సుపరిచితుడుగా ఉన్న ఆయన పార్టీ బలోపేతంలో నిరంతరం కృషి చేశారు. పార్టీ ఏ పిలుపు ఇచ్చిన దాన్ని తూచ తప్పకుండా పాటిస్తూ ప్రతిఒక్కరి గెలుపులో ఆయన ముందుండి నడిపించాడు.

**తొలిసారిగా ఎన్నికల బరిలోకి..**
పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన ఆయన సేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ గా బరిలో దింపారు. స్థానికుడిగా, పార్టీ విధేయుడుగా పేరు, ప్రఖ్యాతలు పొందిన ఆయన స్థానిక ప్రజలతో మంచి స్నేహ సంబంధాలు ఉన్నాయి. వ్యాపార నేపథ్యంలో కూడా అన్ని వర్గాల ప్రజలతో సంబంధాలు ఉండటంతో ఆయన గెలుపు నల్లేరు మీద నడకలాగా మారిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇతర పార్టీల నాయకులతో, ప్రజలతో కూడా ఆయన సంతోష్ అన్నగా గుర్తింపు ఉండటంతో ఆయన విజయం తేటతెల్లమవుతుంది. ఏదిఏమైనాప్పటికీ తొమ్మిదో వార్డు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

# విద్యా వాలంటీర్లకు మూడు నెలల వేతనాలు భరిస్తానన్న సర్పంచ్.



**జగిత్యాల /ఇబ్రహీంపట్నం/జనవరి 30/ (అక్షరం న్యూస్):**
ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గ్రామ సర్పంచ్ పొనకంటి వెంకట్ సమక్షంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో సర్పంచ్ పొనకంటి వెంకట్ మాట్లాడుతూ, తనకు వచ్చే గౌరవ వేతనాన్ని పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు విద్యా వాలంటీర్లకు ఫిబ్రవరి నుండి ఏప్రిల్ వరకు మూడు నెలల వేతనాల చెల్లింపుకు అందజేస్తానని తెలిపారు. విద్యాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.
ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయ భాస్కర్, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల తరపున గౌరవ సర్పంచ్ పొనకంటి వెంకట్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన తీసుకున్న ఈ నిర్ణయం గ్రామంలో విద్యాపై ఉన్న బాధ్యతాభావానికి నిదర్శనమని కొనియాడారు.

## వచ్చే జాతర నాటికి వన దేవతల ప్రాంగణంలో మొత్తం సీసీ

## తల్లుల గద్దెలకు మార్బుల్ తో నిర్మాణం చేపిస్తా
## ఎమ్మెల్యే విజయ రమణారావ



**ఓదెల/పెద్దపల్లి జనవరి 30(అక్షరం న్యూస్)**
ఓదెల మండలంలోని కొలనూరు ధన గుట్ట మధ్యలో చెరువు సమీపంలో వనదేవతలు సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకుని ముక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా సమ్మక్క సారక్క తల్లుల దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు జాతర కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువతో సన్మానం చేసి సమ్మక్క సారలమ్మ దేవతల దర్శనానికి ఆహ్వానించారు ఈ సందర్భంగా సమ్మక్కను సారలమ్మ ను పగిడిద్దరాజును దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ
ఇచ్చిన మాట మేరకు సమ్మక్క సారలమ్మ జాతరకు నూతన తారు రోడ్లు నిర్మాణం చేశామని
ఇచ్చిన మాట తప్పేది లేదు లేదు అని అన్నారు ఇంకా రాబోయే రోజుల్లో
భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలి అని అన్నారు అదేవిధంగా తల్లుల దయతో మళ్లీ వచ్చే జాతర వరకు తప్పకుండా తల్లుల యొక్క జాతర ప్రాంగణంలో పూర్తిగా సిసి చేస్తానని అదేవిధంగా తల్లుల గద్దలకు మార్బుల్ తో నిర్మాణం చేపడతానని అన్నారు
ఇచ్చిన హామీ మేరకు రూ. 1 కోటి రూపాయల నిధులతో సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం నూతనంగా తారు రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరిగింది అని అన్నారు. ఇచ్చిన మాట నెరవేర్చడమే తప్పా మాట తప్పేది లేదని స్పష్టం చేశారు. సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాతర కమిటీ వారు మెరుగైన సౌకర్యాలు కల్పించరాని అన్నారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పిట్టల రవికుమార్ ముదిరాజ్ తో పాటు మండల పార్టీ అధ్యక్షులు పలు గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు మరియు ప్రజాప్రతినిధులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు యువకులు మరియు గ్రామస్తులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## ఇళ్ళు అగ్ని ప్రమాద భాధితునికి రెండు లక్షల ఆర్థిక సహాయ భరోసా



**చొప్పదండి/ కరీంనగర్, జనవరి 30 (అక్షరం న్యూస్)**
పట్టణం లోని 12వ వార్డు పరిధిలో అగ్ని ప్రమాదంతో ఇల్లు పూర్తిగా దగ్ధం అవడం తో స్థానిక బీజేపీ నాయకుడు బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ సంఘటన స్థలముకి వెళ్లి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి సమాచారం చేరవేశారు. బాధిత కుటుంబ సభ్యులతో బండి సంజయ్ ఫోన్ లో మాట్లాడి 2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈయన వెంట జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్,చల్ల అనుష్,సంబోజి సాయి, తదూరి రామ కృష్ణ లు ఉన్నారు.

## రామగుండం నగరపాలక సంస్థలో 706 నామినేషన్లు

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
మున్సిపల్ ఎన్నికలకు సంబందించి రామగుండం నగర పాలక సంస్థ లో మూడవ రోజు శుక్రవారం 525 నామినేషన్ లు దాఖలు అయ్యాయి. ఇందులో
ఎ ఎ పి : 0బి ఎస్ పి 22బి జె పి 75సి పి ఐ ( ఎం ) 5ఐ ఎన్ సి 135
ఎ ఐ ఎం ఐ ఎం 0బి ఆర్ ఎస్ 102టి డి పి 1వై ఎస్ ఆర్ సి పి 0
ఇతర రిజిస్టర్డ్ పార్టీలు 83స్వతంత్ర అభ్యర్థులు 102
మొత్తం 525.
కాగా మొదటి రోజు 13 రెండవ రోజు 168 కలిపి మొత్తశీ నామినేషన్ల సంఖ్య 706 కి చేరింది.




# గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే





జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అంతర్గ మండలం గోలివాడలో నిర్వహించిన శ్రీ సమ్మక్క--సారలమ్మ జాతరలో శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్రాజ్ ఠాగూర్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. నిలువెత్తు బంగారం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా లిఎమ్మెల్యే అమ్మవార్లకు ప్రత్యేక పూజలులి నిర్వహించి, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రార్థించారు. జాతరకు విచ్చేసిన భక్తులతో కలిసి సంప్రదాయ ఎ్ ్రా జా కార్యక్రమాల్లో పాల్గొని, స్థానిక ప్రజలతో సన్నిహితంగా మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులను ఆయన సత్కరించారు.



## తక్కల్లపల్లి గ్రామంలో సమ్మక్క జాతర సందర్శించిన ఎమ్మెల్యే



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ శుక్రవారం పాలకుర్తి మండలం ఈసాల తక్కలపల్లి గ్రామంలో నిర్వహించిన సమ్మక్క సారలమ్మ గద్దెల జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు జాతర కమిటీ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలసి జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు



## వైరా మున్సిపాలిటీ 12 వార్డుకి పోటీ చేస్తున్న అభ్యర్థికి నామినేషన్ పత్రాలు అందజేసిన రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 30 /వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థికి రాష్ట్ర హస్త కళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ దంపతుల చేతుల మీదుగా నామినేషన్ పత్రాన్ని స్వీకరిస్తున్న 12 వ వార్డు అభ్యర్థి కొప్పురావూరి ప్రవల్లిక శబరినాథ్తదితరులు ఉన్నారు



# ఎన్నికల "భారం" పెరగనుందా...!

రాజన్న సిరిసిల్ల, జనవరి -30 (అక్షరం న్యూస్):

మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులకు ఈసారి ఎన్నికల భారం తీవ్రస్థాయిలో పడనుందా..! తీవ్రంగా పోటీ ఉన్న వార్డుల్లో ఓటుకు డిమాండ్ పెరగనుందా..! ఖర్చు భారం ఎక్కువగా ఉండబోతుందా..! అనే ప్రశ్నలు వార్డు వార్డుకు వీధి వీధిలో వినిపిస్తున్నాయి. ఖర్చు భారం ఎవరు భరిస్తారో వారికే విజయం దక్కనుందా...! అనేది మరికొద్ది రోజుల్లో తేలనుంది... ఎన్నికలలో ఖర్చు పెట్టే లెక్క ప్రతిది అధికారులకు చూపెట్టాలనే నిబంధన ఉంది.. దీనిని పాటించకుండా తమ తీరు తమదే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఎన్నికలవేళలో మద్యం, డబ్బులు ఏరులై పారుతున్న పట్టించుకోకుండా అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంపై తీవ్ర విమర్శలకు దారి తీస్తుంది... అయినా కూడా సంబంధిత



అధికారుల తీరు మారడం లేదు.. ఎన్నికల కోడ్ ఉల్లంఘన, నిబంధనలు గాలికి వదిలేసి ఇష్టరాజ్యంగా వీధుల్లో "ఎన్నికల సరుకుల" పంపిణీ జరుగుతున్న పట్టించుకోకపోవడమే దీనికి కారణం.. ఇప్పటికే పలు వార్డుల్లో రాత్రి వేళలో సిట్టింగులు మొదలయ్యాయి... చీకట్లో మంతనాలు భుజగింపులు మొదలుకానున్నాయి. జనవరి 30వ తేదీ నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. దీంతో కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థులు ఆశతో, ఉత్సాహంతో, ఉత్కంఠతతో తమ నామినేషన్ దాఖలు చేశారు. అయితే విజయం మాత్రం "లక్ష్మికటాక్షం" కురిపించిన వారికే దక్కుతుందా.. తేలాల్సి ఉంది.

## పెద్దపల్లిలో స్పర్శ్ లెప్రసీ అవేర్‌నెస్ క్యాంపెయిన్

- విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన డీఎంహెచ్ఓ డా. ప్రమోద్ కుమార్



పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 30 అక్షరం న్యూస్;

జాతీయ కుష్ఠ నిర్మూలన అవగాహన కార్యక్రమం (స్పర్శ్ లెప్రసీ అవేర్‌నెస్ క్యాంపెయిన్ -- ూూజ)ను గురువారం పెద్దపల్లిలోని తెలంగాణ మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్ఠ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డా. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ వర్ధంతి రోజున ప్రతి సంవత్సరం జాతీయ కుష్ఠ నిర్మూలన దినోత్సవాన్ని (ూత్ఱ-ావజూతీశిం ఋుఎ) నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో డీపీఎంఓలతో పాటు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు పాల్గొని ప్రజల్లో కుష్ఠ వ్యాధిపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. అలాగే అన్ని గ్రామ పంచాయతీలలో యువజన సంఘాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, డ్వాక్రా గ్రూప్ మహిళలను భాగస్వాములుగా చేసుకుని ప్రతిజ్ఞలు చేయించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్పర్శ లేని రాగి లేదా గోధుమ రంగు మచ్చలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు. కుష్ఠ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి పూర్తి చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందని, నిర్లక్ష్యం చేస్తే అంగవైకల్యం ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బి. శ్రీరాములు, డిప్యూటీ పారా మెడికల్ అధికారులు కె. రమేష్, బి. దేవి సింగ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఉమా మహేశ్వర్, ఎంపీహెచ్ఈఓ రాజేష్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పాఠశాల ప్రిన్సిపాల్ దీప్తి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలన వైఫల్యం నుంచి దృష్టి మళ్లించేందుకే కేసిఆర్‌కు సిట్ నోటీసులు

- బీ ఆర్ ఎస్వి నవాజ్

రాజన్న సిరిసిల /ముస్తాబాద్/జనవరి -30(అక్షరం న్యూస్)




కాంగ్రెస్ ప్రభుత్వం పాలన వైఫల్యం వరుస స్కామ్ లో నుంచి దృష్టి మళ్లించేందుకే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సీట్ నోటీసులు ఇచ్చిందని ముస్తాబాద్ మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఎండి నవాజ్ మండిపడ్డారు. ఫోన్ టాపింగ్ కేసులో సిటి నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు ప్రస్తుతం తెలంగాణలో ప్రజా పాలన కాదు నోటీసుల పాలన డైవర్షన్ పాలన కక్ష సాధింపు పాలన నడుస్తుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రతీకార రాజకీయాలను ప్రతిఘటిస్తూనే ఉంటుందని, ప్రజల వద్దకు పోరాటాన్ని తీసుకెళ్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఎన్ని కుట్రలు పన్నిన ఎన్ని కేసులు పెట్టిన బీ ఆర్ ఎస్ నాయకులు సింహాముల గర్జిస్తూ ఉంటారని అన్నారు.

## 33వ డివిజన్ బిజెపి అభ్యర్థిగా మిట్టపల్లి సతీష్ నామినేషన్



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన నామినేషన్ల కేంద్రంలో శుక్రవారం ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన మిట్టపల్లి సతీష్ బిజెపి అభ్యర్థిగా 31 వ డివిజన్ నుంచి కార్పొరేటర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం ఆయన పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి నామినేషన్ కేంద్రం వరకు తరలి వెళ్లారు. స్థానికులు బిజెపి శ్రేణులు బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. స్థానికంగా ఉండి ప్రజలకు సేవ చేయడానికి పోటీ చేస్తున్నానని మిట్టపల్లి సతీష్ తెలిపారు గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

## మేడారంలో ఎటుచూసినా 'బంగారమే'!



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 30 :

మేడారం జాతరకు భక్తజన సందోహం పోటెత్తింది. వనదేవతలు గద్దెలపైకి చేరడంతో మొక్కులు చెల్లించడానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. అమ్మవార్లకు అత్యంత ప్రీతిపాత్రమైన 'బంగారం'(బెల్లం) సమర్పించేందుకు బారులు తీరారు. తమ బరువుకు తూగేలా తులాభారం వేసి, ఆ బెల్లాన్ని గద్దెలపై సమర్పిస్తున్నారు. జాతర ప్రాంగణమంతా బంగారు వర్ణపు బెల్లం కుప్పలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మేడారంలో ఎటుచూసినా 'బంగారమే' కనిపిస్తోంది.

# నామపూర్‌లో సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-30(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలము నామపూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలోమండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సీఎం కప్- 2026 క్రీడా పోటీలు శుక్రవారంప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు కొనసాగనున్న.. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్ బాల్, యోగా, అథ్లెటిక్స్ పోటీలను ఎంఈఓ నిమ్మ రాజి రెడ్డి తో కలిసి , -ఎంపీడీఓ లచ్చాలు.నామపూర్ సర్పంచ్ మాదాసు అనిల్ లుప్రారంభించారు.మొదటి రోజు మహిళలవిభాగానికి సంబంధించిన పోటీలు విజయవంతంగా ముగిశాయి.అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడలను కేవలం పోటీలుగా కాకుండా, ఆరోగ్యకరమైన జీవన విధానంగా అలవాటు చేసుకోవాలని సూచించారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, సహనం, జట్టు భావన పెంపొందుతాయన్నారు.విద్యతో పాటు క్రీడలు సమానంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని, క్రీడల ద్వారా విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెరుగుతుందన్నారు. క్లస్టర్ స్థాయిలో ప్రతిభ కనబరిచి , జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వాలని ఆకాంక్షించారు జరిగినమహిళల ఖో-ఖో పోటీల్లో ప్రథమ స్థానం నామాపూర్ ద్వితీయ స్థానం -- చికోడ్ మహిళల కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానం ముస్తాబాద్ ద్వితీయ స్థానంఅవునూర్అథ్లెటిక్స్: లాంగ్ జంప్ విభాగంలో కుర్ర గీత పోతుగల్ క్లస్టర్ ప్రథమ స్థానం.. పుల్లూరు రచన





ముస్తాబాద్ క్లస్టర్ ద్వితీయ స్థానం సాధించారు..షాట్ పుట్ విభాగంలో బుచ్చేల్లి.హృతిక ప్రియదర్శిని బంధనకల్ క్లస్టర్ మొదటి స్థానం గొడుగు.మానస నామపూర్ క్లస్టర్ ద్వితీయ స్థానం..సాధించారు100 మీటర్ల రన్నింగ్ విభాగంలో శ్రావణి చీకోడ్ క్లస్టర్ ప్రథమ స్థానం.... మని హర్షిని మద్దికుంట క్లస్టర్ ద్వితీయ స్థానం.....200 మీటర్ల రన్నింగ్ విభాగంలో వైష్ణవి నామాపూర్ క్లస్టర్ ప్రథమ స్థానం... మణిహర్షిని మద్దికుంట క్లస్టర్ ద్వితీయ స్నానం సాధించారు...ఈ పోటీల్లో వివిధ గ్రామాల క్రీడాకారిణులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ కనబరిచారు. విజేతలైన జట్లను నిర్వాహకులు అభినందించగా, పాల్గొన్న ప్రతి క్రీడాకారిణిని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమాన్ని సీఎం కప్ మండల స్థాయి కమిటీ -- ఎంపీడీవో లచ్చాలు... ఎంఈఓ నిమ్మ రాజిరెడ్డి, నామాపూర్ సర్పంచ్ మాదాసు ఆంజనేయులు..కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యెల్ల బాల్ రెడ్డిఉప సర్పంచ్ తాడెపు కొమురయ్య, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ తలరి రాణి నర్సింహులు, వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్ గౌడ్, శ్రీనివాసు పరశురాములు, రాజశేఖర్ శ్యాంసుందర్, గోపి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

# ఏం రాస్తావో రాసుకో.. ఎవరికీ చెబుతావో చెప్పుకో

- పాత్రికేయులపై చిందులు తొక్కిన మహిళా పోలీస్..
- సమ్మక్కసారలమ్మ జాతరలో జర్నలిస్టులకు తీవ్ర అవమానం..

కాల్వశ్రీరాంపూర్ పెద్దపల్లి జిల్లా, జనవరి 30 అక్షరం న్యూస్;

ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా ఉండే పాత్రికేయులపై సమాజంలో నిత్యం ఏదో ఒక సందర్భంలో అవమానాలు,దాడులు జరుగుతూనే ఉన్నాయి.అయితే ఇక్కడ పాత్రికేయులకు జరిగిన అవమానానికి ఏకంగా చట్టాలను కాపాడుతానని ప్రతిజ్ఞ చేసిన మహిళా పోలీస్ కావడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.వివరాలిలా ఉన్నాయి.కాల్వశ్రీరాంపూర్ మండలం మీర్జంపేట గ్రామంలో శుక్రవారం జరిగిన సమ్మక్క సారలమ్మ జాతరలో పోలీసులు,వాలంటరీల అత్యుత్సాహం వల్ల కలం కార్మికులకు తీవ్ర అవమానం జరిగింది.మండలానికి చెందిన సీనియర్ రిపోర్టర్ జీలుకర రమేష్ వృత్తిలో భాగంగా జాతర విశేషాలను కవరేజీ చేయడానికి వెళ్ళాడు.తన భర్త విధి నిర్వహణలో భాగంగా జాతరలో ఉన్నాడని తెలుసుకున్న రమేష్ సతీమణి అమ్మవార్ల దర్శనం కోసం అక్కడకు వచ్చింది.భార్య ఆరోగ్యరీత్యా బాగోలేదనే కారణంతో అక్కడే విధుల్లో ఉన్న



మహిళా పోలీస్ అధికారిణి నీ కలిసి దర్శనం చేసుకోవడానికి అనుమతి కోరారు.అయితే,రమేష్ దంపతుల విజ్ఞప్తిని పట్టించుకోని సదరు అధికారిని,కనీసం పాత్రికేయుడని చూడకుండా,పాత్రికేయులతో మాకు పని లేదని,మీరెవరైతే నాకేంటి మాకు అందరూ సమానమే అంటూ పాత్రికేయునితో అమర్యాదగా వ్యాఖ్యలు చేసింది.అక్కడితో ఆగకుండా,నా మీద ఏ వార్త రాసుకుంటావో రాసుకో.. సస్పెండ్ చేపిస్తావా చేసుకో..అంటూ చిందులు తొక్కింది.పోలీసులు, వాలంటరీలు జాతర కొనసాగే సమయంలో సీనియర్ సిటిజన్స్,దివ్యాంగులకు,అనారోగ్య రీత్యా ఉన్నవారికి ప్రత్యేక దర్శనం కోసం ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది.అలాంటి సౌకర్యాలు జాతరలో కనీసం కానరాడం లేదని భక్తులు ఆరోపించారు.సమాజంలో నిత్యం ప్రభుత్వానికి అధికారులకు అందుబాటులో ఉంటూ వారు చేసే కార్యక్రమాలను వార్తల రూపంలో ప్రజలకు చేరవేస్తూ కీలకపాత్ర పోషిస్తున్న పాత్రికేయులకు ఇలాంటి అవమానాలు జరగడం సిగ్గుచేటని పలు జర్నలిస్టులు సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు.ఇటీవల జరిగిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామణారావు కార్యక్రమంలో జర్నలిస్టుతో ఒక పోలీసు ఉద్యోగి ఇదేవిధంగా ప్రవర్తించగా పరిస్థితి విషమంగా మారడంతో ఎమ్మెల్యే పోలీసుల తరపున క్షమాపణలు చెప్పడంతో పాటు, మరోసారి ఇలా జరగకుండా తగు సూచనలు చేస్తానని స్పష్టం చేశారు.అయినా ఇలాంటి సంఘటనలు పెద్దపల్లి నియోజకవర్గంలో చోటు చేసుకోవడం పట్ల జర్నలిస్టులు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# 33వ డివిజన్ బరిలో దుర్గం నగేష్

- కార్పొరేటర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు
- పదవుల కంటే పేదల కన్నీళ్లు తుడవడమే లక్ష్యం
- భారీగా తరలివచ్చిన అభిమానులు, సామాజిక కార్యకర్తలు
- సేవకు పట్టం కట్టాలని ఓటర్లకు విజ్ఞప్తి

జ్యోతి నగర్? ఎన్టీపీసీ, జనవరి 30: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నగరపాలక సంస్థ 33వ డివిజన్ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. సామాజిక సేవా కార్యక్రమాలతో నిత్యం ప్రజల మధ్య ఉండే సమతా ఫౌండేషన్ చైర్మన్, సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ శుక్రవారం 33వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. తన మద్దతుదారులు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీగా తరలివెళ్లి ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు.



### గుర్తుండిపోయే సేవలే పెట్టుబడిగా..

కేవలం ఎన్నికల సమయంలో వచ్చే నాయకుల్లా కాకుండా, ఆపదలో ఉన్నప్పుడు ఆదుకునే వ్యక్తిగా నగేష్‌కు డివిజన్‌లో మంచి పేరుంది. ముఖ్యంగా కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ఆయన చేసిన సేవలు, అన్నపూర్ణ కాలనీలో సొంత నిధులతో నిర్మించిన 'సమత గ్రంథాలయం' ద్వారా విద్యార్థులకు అందిస్తున్న విజ్ఞాన సంపద ఆయనకు ప్రధాన బలమని విశ్లేషకులు భావిస్తున్నారు.

### వివక్ష లేని సమాజమే ధ్యేయం..

నామినేషన్ అనంతరం నగేష్ మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే తన ఆశయమని పేర్కొన్నారు. "వారసులంటే ఆస్తిని పంచుకునే వారు కాదు.. ఆశయాలను పంచుకునే వారు" అని నమ్మి యువతలో చైతన్యం నింపుతున్నట్లు చెప్పారు. డివిజన్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి ప్రజలు తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు.

### అండగా నిలిచిన నేతలు:

ఈ కార్యక్రమంలో చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, నాస సునీత, తాళ్లపల్లి రవళి, జిమ్మిడి శాంతి కుమార్, చందనగిరి శంకర్, దుర్గం వెంకట నరసయ్య, రామటెంకి విశ్వనాథ్, కుమ్మరి మల్లేష్, దాసరి వంశీకృష్ణ తదితరులు పాల్గొని నగేష్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

# వనదేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి..ప్రణవ్..

- నియోజకవర్గంలో సమ్మక్క సారలక్క జాతరలో మొక్కులు చెల్లించిన పార్టీ చీఫ్..
- వనం నుండి జనంలోకి వనదేవతలు..



కరీంనగర్/హుజురాబాద్/జనవరి 30/అక్షరం న్యూస్:

కుంకుమ భరణీ దేవతగా,కోట్లాది మంది కొంగు బంగారంగా నిలిచిన వన దేవతల ఆశీస్సులు హుజురాబాద్ ప్రజలందరిపై ఉండాలనీ కోరుకుంటున్నట్లు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు.శుక్రవారం రోజున హుజూరాబాద్ పట్టణ పరిధిలోని రంగనాయకుల గుట్ట,మండల పరిధిలోని జూపాక గ్రామంలో,జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవపూర్,వీణవంక మండల కేంద్రంలో మినీ మేడారంగా జరుగుతున్న సమ్మక్క సారలక్క జాతరకు ఆయన హజరయ్యారు.ఈ సందర్భంగా జాతర కమిటీ పార్టీ ఇంచార్జికు ఘన స్వాగతం పలికారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ పోరాట పటిమకు స్ఫూర్తిగా నిలిచిన సమ్మక్క సారలక్క తల్లులను దర్శించుకోవడం సంతోషంగా ఉందని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తరుపున అన్ని చర్యలు తీసుకున్నామని,భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూసుకున్న జాతర కమిటీ వారిని అభినందిస్తున్నట్లు తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ప్రణవ్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ,మండల,జమ్మికుంట పట్టణ,వీణవంక మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఖమ్మం కటకం షో రూమ్‌లో నూతన రిజిస్ట్రేషన్ ను ప్రారంభించిన జిల్లా రవాణాశాఖ అధికారి ధర్మపురి జగదీష్




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 30 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన షో రూమ్ లోనే నూతన రిజిస్ట్రేషన్ల ప్రక్రియను ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్ ప్రారంభించారు...ఖమ్మం కటకం హోండా షో రూమ్ నందు గురువారం ప్రథమంగా నూతన ఆన్లైన్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం కటకం యజమాని చిన్న హనుమంతరావు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్ హాజరై నూతనంగా రిజిస్ట్రేషన్ షో రూమ్ నందు డిటిఓ జగదీష్ ప్రారంభించారు. ఖమ్మంలోని కటకం హోండా షో రూమ్ నందు ఈరోజు ప్రథమంగా చేసినటువంటి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ యజమాని కటకం చిన్న హనుమంతరావు, కటకం ఆకాష్ నూతనంగా కొనుగోలు చేసిన వాహనదారుడు కి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ను వాహనదారుడుకుడిటిఓ జగదీష్ అందజేశారు. ఈ సందర్భంగా డిటిఓ మాట్లాడుతూ..వాహనదారులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు ఎ .వరప్రసాద్, ఆర్. స్వర్ణలత, జి.దినేష్ , స్పార్టకస్,సుమలత, ఏవో రవికుమార్ రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంట 24వ వార్డులో నూతన రాజకీయాలకు శ్రీకారం

- కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అరికిల్ల స్రవంతి భానుచందర్
- ఆదరించండి వార్డు అభివృద్ధికి పాటుపడుతా
- మీ కుటుంబ సభ్యురాలుగా ఉంటూ మీకు సేవ చేసుకుంటా




జమ్మికుంట 24 వ వార్డు అభ్యర్థి అరికిల్ల స్రవంతి భానుచందర్

కరీంనగర్/జమ్మికుంట/జనవరి 30/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి కాలనీ 24వ వార్డులో మున్సిపల్ ఎన్నికలు రోజు రోజుకీ రాజకీయంగా వేడెక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అరికిల్ల స్రవంతి భానుచందర్ శుక్రవారం నామినేషన్ పత్రాలు సమర్పించడంతో ఎన్నికల సమీకరణలు మారుతున్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. నామినేషన్ అనంతరం స్రవంతి మాట్లాడుతూ...ఇన్నాళ్లుగా పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి దూరమైన 24వ వార్డులో ఈసారి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని నూతన రాజకీయాలకు నాంది పలకనున్నట్లు స్పష్టం చేశారు. ఎన్నికల సమయం వచ్చినప్పుడు మాత్రమే కనిపించే నాయకత్వానికి ప్రజలు విసిగిపోయారని, వార్డు ప్రజలకు అవసరమైనది మాటలు కాదు -- పనిచేసే ప్రతినిధి అని ఆమె పరోక్షంగా ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. కాలనీలోని తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం వంటి సమస్యలు సంవత్సరాలుగా అలాగే ఉండిపోయాయని అన్నారు. ప్రజల మధ్యే ఉండి సమస్యల పరిష్కారానికి పోరాడే నాయకత్వమే కాంగ్రెస్ పార్టీదని ఆమె చెప్పారు. ప్రజల ఓటు హక్కును నిర్లక్ష్యం చేసిన వారికే ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పబోతున్నారని, అభివృద్ధి కోసం నిజంగా కృషి చేసే వారికే మద్దతు లభిస్తుందని స్రవంతి ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో వ్యక్తిగత లాభాల కోసం రాజకీయాలు చేసే శక్తులకు కాకుండా, ప్రజా సంక్షేమాన్ని ముందుకు నడిపించే 'చేతి గుర్తు'కు ఓటు వేయాలని ఆమె పిలుపునిచ్చారు. భారీ మెజారిటీతో గెలిపిస్తే 24వ వార్డును అభివృద్ధిలో ముందుండే వార్డుగా మార్చుతానని హామీ ఇచ్చారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై మద్దతు తెలిపారు. 24వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి బరిలోకి దిగడంతో ప్రతిపక్షాల్లో చర్చ మొదలైందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## పెద్దంపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం



కరీంనగర్ /జమ్మికుంట/ జనవరి 30 /అక్షరం న్యూస్:

మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని గ్రామ సర్పంచ్ ఎగిత పద్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎగితపద్మ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి వివక్షత లేకుండా అందరూ సమానంగా జీవించాలని వయస్సుతో తేడా లేకుండా అందరూ చదువుకోవాలని గ్రామంలో నిరక్షరాస్యత అనేదే లేకుండా చేయాలని తెలిపారు. గ్రామంలో రెండు వర్గాల పద్ధతి పాటించరాదని పాటించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు, ప్రతి వ్యక్తి దేవాలయానికి వెళ్లే హక్కు ఉన్నదని స్వేచ్ఛ సమానత్వం సౌభ్రతత్వంగా జీవించాలని ఆర్టికల్ 25 లో భారత దేశంలోని ప్రతి వ్యక్తి ఏ మతాన్నైనా స్వీకరించే హక్కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో తెలిపారు అన్నారు. బాల్యవివాహాలు ,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, జోగిని వ్యవస్థ నిర్మూలించాలని తెలిపారు. అనంతరం గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లాను కుష్టు వ్యాధి రహిత జిల్లాగా మార్చుటలో పెద్దంపల్లి గ్రామ ప్రజల సమక్షంలో స్పర్ష్ లేప్రసి అవేర్నెస్ క్యాంపెనింగ్ సందర్భంగా ప్రజలందరి చేత తమ వంతు ప్రయత్నం చేస్తామని తమ గ్రామంలో ఆ వ్యాధి లక్షణాలు ఉన్న వారి పట్ల వివక్ష చూపించకుండా వారికి వ్యాధి నిర్మూలనకై ప్రభుత్వం వారు చేస్తున్న శిక్షణ కార్యక్రమాల గురించి మోటివేట్ చేసి వ్యాధి నిర్మూలనకై కృషి చేస్తామని గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎగిత పద్మ కుమార్, గ్రామ కార్యదర్శి ప్రదీప్, ఏఎన్ఎం శ్యామల, ఆశ వర్కర్లు సుమలత స్వరూప, అంగన్వాడి టీచర్ రమాదేవి, జి పి ఓ పాక సతీష్, వార్డు సభ్యులు, నవీన్, హరీష్ ,రాజ్ కిరణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చివరి రోజు నామినేషన్లు జోరు...

# సమయం లేకపోవడంతో తగ్గుతున్న నామినేషన్లు..





జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం నగరపాలక సంస్థ జరుగుతున్న ఎన్నికల్లో చివరి రోజు నామినేషన్ల గడువు ముగుస్తున్న శుక్రవారం 60 డివిజన్లలో ఊహించిన దానికన్నా తక్కువ నామినేషన్లు దాఖలు అయ్యాయి. సమయం తక్కువగా ఉండడం సమ్మక్క జాతర వల్ల నామినేషన్ల పై ఎఫెక్ట్ పడింది. పోటీ చేయాలనుకున్న చాలామంది హఠాత్తుగా ఎన్నికల రావడంతో చాలామంది ఎన్నికలకు సమాయుత్తం కాలేకపోయారు. దాంతో పాటు సమ్మక్క జాతర రావడంతో ఊళ్ళన్నీ ఖాళీ అయిపోయాయి. అయినప్పటికీ శుక్రవారం పలు డివిజన్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఎంపీటీసీ జిల్లా పరిషత్ హై స్కూల్ లోని పది డివిజన్లలో ఊహించిన దానికన్నా తక్కువగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. మధ్యాహ్నం వరకు అంతంత మాత్రంగానే కొనసాగిన నామినేషన్ల ప్రక్రియ సాయంత్రం కాగానే ఊపందుకుంది. సాయంత్రం 5 గంటల వరకు హాజరైన వారిని మాత్రమే లోపలికి పంపించారు. కొన్ని డివిజన్లో రాత్రి 8: 30 దాటుతున్న ఇంకా నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ కేంద్రాన్ని గోదావరిఖని ఏ సిపి రమేష్ ఎన్ టి పి సి ఎస్ ఐ ఉదయ్ కిరణ్ సందర్శించారు. మాతంగి కాలనీ గౌతమి నగర్ లక్ష్మీపురం ఎలుకలపల్లి గేట్ కాజిపల్లి ఎన్టిపి సీట్ టౌన్షిప్ కృష్ణా నగర్ చల్లపల్లి రామయ్యపల్లి మేడిపల్లి పోరటపల్లి అన్నపూర్ణ కాలనీ ఆటోనగర్ కెసిఆర్ కాలనీ చంద్రబాబు నాయుడు కాలనీ తదితర డివిజన్లో నుంచి నామినేషన్లు వేశారు. బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ తో పాటు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జనసేన అభ్యర్థులు కూడా నామినేషన్లు దాఖలు చేశారు



## 31 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సహిదా అసిఫ్ నామినేషన్ దాఖలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి ఆటోనగర్ ఏరియా కు చెందిన 31వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి ఎన్టిపిసి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా సతీమణి సహిదా అసిఫ్ శుక్రవారం తమ నామినేషన్ సమర్పించారు. స్థానికులు ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ వరకు ర్యాలీ కొనసాగింది అనంతరం. ఆసిఫ్ పాషా కాంగ్రెస్ పార్టీ నాయకులు సాహిదా తమ నామినేషన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. 31 వ డివిజన్ తో 50 సంవత్సరాల అనుబంధం ఉందని అక్కడి ప్రజలు తమను ఆదరిస్తారని నమ్మకం ఉందని ఆసిఫ్ భాష అన్నారు.

## కల్లూరు కాంగ్రెస్ పార్టీ 7వార్డు కౌన్సిలర్గా భుక్య శివకుమార్ నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి...

- జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 30/ తల్లాడ (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీలోని ఏడో వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న భూక్యా శివకుమార్ నాయక్ ను మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనిల్ చౌదరి కోరారు. కల్లూరు మున్సిపాలిటీలో (7) వార్డుగా (కాంగ్రెస్) గా పోటీ చేయడానికి నామినేషన్ భూక్య శివకుమార్ నాయక్ నామినేషన్ పత్రం దాఖలా చేయడం జరిగింది మద్దతుగా రాష్ట్ర నాయకులు మట్ట దయానంద్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా యువ నాయకుడు అడపా అనిల్ చౌదరి తోటకూర రామకృష్ణ గురువారం కలిశారు. కాంగ్రెస్ పార్టీ గెలవడానికి ఇన్చార్జి తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా

# నామినేషన్ దాఖలు చేసిన కట్ల సంతోష్...







ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 30/ వైరా ( అక్షరం న్యూస్)

వైరా. వైరా మున్సిపాలిటీ తోమిదో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కట్ల సంతోష్ రెండు సెట్ల నామినేషన్ దాఖలు ఇవ్వడం జరిగింది. ఈ నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యదేవర శ్రీధర్, చెరుకూరి కిరణ్, మునగాల. పుల్లయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు మేదరమెట్ల పూర్ణచంద్రరావు, మందడపు వాసు, కొక్కిరేణి లింగయ్య, గుర్రం పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మీరు హామీ ఇవ్వండి నెరవేర్చే బాధ్యత నాది

**ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల సమావేశంలో మంత్రి పొంగులేటి..**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 30 (అక్షరం న్యూస్)

ఖమ్మం : "వార్డుల్లోకి వెళ్ళండి.. జనం సమస్యలను గుండెలకు హత్తుకోండి.. పరిష్కరిస్తామని గట్టిగా హామీ ఇవ్వండి.. వాటిని నెరవేర్చే బాధ్యత తనది" అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఏదులాపురం అభ్యర్థులకు స్పష్టం చేశారు. ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో 32 వార్డుల అభ్యర్థులు, ఇన్-చార్జులతో శుక్రవారం రాత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల వారీగా సమావేశం నిర్వహించిన మంత్రి మాట్లాడుతూ... మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంటే, ఏదులాపురం రూపురేఖలను మారుస్తానని మంత్రి చెప్పారు. అభివృద్ధిలో ఏదులాపురాన్ని రాష్ట్రానికే ఒక దిక్సూచిగా, ఆదర్శ మున్సిపాలిటీగా నిలబెట్టే బాధ్యత తనదేనని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఏదులాపురాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రచారంలో భాగంగా ప్రతి వార్డులోనూ తాను స్వయంగా పర్యటించి ప్రచారం నిర్వహిస్తానని వెల్లడించారు. ప్రత్యర్థుల ఎత్తుగడలను చిత్తు చేస్తూ, దూకుడుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వార్డు, జోనల్ ఇన్-చార్జులు, అభ్యర్థులు సమన్వయంతో ప్రతి ఓటరును కలిసి కాంగ్రెస్ వైపు తిప్పుకోవాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలను వివరిస్తూనే, అభివృద్ధి పట్ల వారికున్న నిబద్ధతను చాటిచెప్పాలన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకోవడమే ఏకైక లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని మంత్రి పొంగులేటి దిశానిర్దేశం చేశారు.

# తనుశ్రీ నాలుగో వర్ధంతి సందర్భంగా నిరుపేదలకు అన్నదానం



పెద్దపల్లి, టౌన్ జనవరి 30 అక్షరం న్యూస్;

పస్తం తనుశ్రీ నాలుగో వర్ధంతి సందర్భంగా శుక్రవారం రోజున లయన్స్ క్లబ్ పెద్దపల్లి ఎలైట్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపేద రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది పేద పేషెంట్లకు భోజనం అందజేశారు.ఈ సందర్భంగా తనుశ్రీ తల్లిదండ్రులు పస్తం లక్ష్మణ్ మాట్లాడుతూ, తమ కూతురు జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం పేదలకు అన్నదానం చేయడం తమ కుటుంబ సంప్రదాయంగా కొనసాగిస్తామని తెలిపారు. సేవాభావంతో చేసే ఈ కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.ఈ అన్నదాన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పెద్దపల్లి ఎలైట్ మాజీ అధ్యక్షుడు కంకటి శ్రీనివాస్, ట్రెజరర్ సయ్యద్, ఇమామ్‌తో పాటు క్లబ్ సభ్యులు, స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాన్ని ఆసుపత్రిలో ఉన్న రోగులు, వారి కుటుంబ సభ్యులు అభినందించారు.

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి జనవరి 30 అక్షరం న్యూస్;

గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.శుక్రవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మంథని లోని ఆర్డీఓ కార్యాలయంలో 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి 2027 జూన్ 26 నుంచి 2027 జూలై 7 వరకు గోదావరి నదికి 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా పుష్కరాలు జరుగుతాయని, దీనికి సంబంధించి మన జిల్లాలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు అవసరమైన ఘాట్ నిర్మాణం, రోడ్డు విస్తరణ, లైటింగ్, ఇతర ఏర్పాట్లు, ఆలయాల అభివృద్ధి కు ప్రతిపాదనలు తయారు చేసి వీలైనంత త్వరగా సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, ఈఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి













**వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ విద్యార్థులకు ఎమ్మెల్యే పరామర్శ..**

**భోజనం వికటించి..14 మంది విద్యార్థులకు అస్వస్థత..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 30 /వైరా (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం బోడియ తండా ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం వికటించి 14 మంది విద్యార్థులు ఆస్వస్థత.కు గురయ్యారు. కొనిజర్ల మండలం బోడియ తండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 38 మంది చిన్నారి విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నారు. మధ్యాహ్న భోజనంలో తయారుచేసిన పప్పు ఎగ్ ను విద్యార్థులకు వడ్డించారు. విద్యార్థులు భోజన అనంతరం గంట తర్వాత కడుపులో నొప్పి వాంతులతో 14 మంది విద్యార్థులు అస్వస్థ గురయ్యారు. వెంటనే పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ప్రైవేటు వాహనాలలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అస్వస్థ గురైన విద్యార్థులను ఆసుపత్రిలో ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ తాసిల్దార్ అరుణ ఎంఈఓ పరామర్శించారు. అస్వస్థకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కోరారు.

# మహిళా క్రికెటర్లకు బంగారు భవిష్యత్తు





- గెలుపోటములను పట్టించుకోకుండా ముందుకు సాగండి
- ఇందిరాగాంధీ జాతీయ మహిళా టి20 క్రికెట్ టోర్నీలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
- క్రీడాకారులకు పౌష్టికాహార కిట్లు అందజేత

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 30 (అక్షరం న్యూస్)

ఖమ్మం: మన అమ్మాయిలు ఐసీసీ వరల్డ్ ఛాంపియన్ షిప్ గెలిచాక.. మహిళా క్రికెట్ కు మరింత ఆదరణ పెరిగిందని, బంగారు భవిష్యత్తు ఉంటుందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో ఇందిరాగాంధీ ఐదో జాతీయ సీనియర్ మహిళా టీ-20 క్రికెట్ టోర్నీని ప్రారంభించి, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రికెటర్లకు పౌష్టికాహారంతో కూడిన స్నాక్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగ అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యమిస్తుందని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ.. ప్రతిభ కలిగిన వారిని ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు కృషి జరుగుతోందని, గెలుపోటములను పట్టించుకోకుండా పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. పోటీలను విజయవంతంగా కొనసాగిస్తున్న నిర్వాహకులు ఎండి.మతిన్ ను ఎంపీ అభినందించారు. లిబ్యాట్ పట్టి.. జోష్ నింపిలి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి.. మహిళా క్రికెటర్లతో కలిసి కాసేపు క్రికెట్ ఆడారు. బ్యాట్ పట్టి.. ఉత్సాహంగా ఆడి క్రీడాకారుల్లో కొత్త ఉత్సాహం నింపారు. లిసీఎం కప్ క్రీడా పోటీల సందర్శన, సింథటిక్ ట్రాక్ పనుల పరిశీలనలి సర్దార్ పటేల్ స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్ పరిసరాల్లో కొనసాగుతున్న సీఎం కప్ క్రీడా పోటీలను ఎంపీ రఘురాం రెడ్డి పరిశీలించారు. అలాగే.. స్టేడియంలో కొనసాగుతున్న సింథటిక్ ట్రాక్ నిర్మాణ పనులను పరిశీలించి.. నాణ్యతగా కాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో..: జిల్లా క్రీడల అధికారి సునీల్ రెడ్డి, కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, తుమ్మా అప్పిరెడ్డి, పలువురు నాయకులు, క్రీడా అధికారులు, కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మం పర్యాటక భవిష్యత్తుకు దిశానిర్దేశం



**•ఖిల్లా రోప్‌వే పనులపై మంత్రి తుమ్మల ఫోకస్..**
**•ఖమ్మం ఖిల్లా రోప్ వే పనులు పురోగతిపై మంత్రి తుమ్మల సమీక్ష...**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 30 (అక్షరం న్యూస్)

మంత్రి తుమ్మల తో భేటీ అయిన రోప్ వే సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సీ.ఈ.ఓ రంజిత్ పక్రాసీ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు , కమీషనర్ వల్లూరి క్రాంతి మరియు మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్య తో ఫోన్ లో మాట్లాడిన మంత్రి తుమ్మల రోప్ వే నిర్మాణం కోసం నిధులు విడుదల చేసి పనులు వేగవంతం అయ్యేలా చొరవ తీసుకోవాలని కోరిన మంత్రి తుమ్మల

ఖమ్మం పర్యాటక రంగంలో మకుటంలా ఖిల్లా రోప్ వే నిర్మాణం....మంత్రి తుమ్మల ఖమ్మం పర్యాటక రంగాన్ని కొత్త మలుపు తిప్పే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా భావిస్తున్న చారిత్రక ఖిల్లా రోప్‌వే నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఖమ్మం నగరానికి పర్యాటక కేంద్రంగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. సచివాలయంలో కీలక భేటీశుక్రవారం హైదరాబాద్‌లో రోప్‌వే నిర్మాణ బాధ్యతలు చేపట్టిన రోప్‌వే సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సీఈఓ రంజిత్ పక్రాసీ మంత్రి తుమ్మలతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఖిల్లా రోప్‌వే నిర్మాణ పనుల పురోగతి, ఇప్పటివరకు పూర్తైన దశలు, భవిష్యత్తు కార్యాచరణపై విస్తృతంగా చర్చ జరిగింది. పనుల స్థితిగతులపై సమీక్షరోప్‌వే నిర్మాణ పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో సీఈఓ రంజిత్ పక్రాసీ మంత్రి తుమ్మలకు సవివరంగా వివరించారు. భూసేకరణ, సాంకేతిక అంశాలు, నిర్మాణ పనుల షెడ్యూల్‌పై సమగ్ర నివేదిక సమర్పించారు. పనులు మరింత వేగంగా సాగేందుకు అవసరమైన అంశాలను మంత్రి తుమ్మల అడిగి తెలుసుకున్నారు. పర్యాటక శాఖ మంత్రి మరియు అధికారులతో ఫోన్‌లో సమీక్ష.. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు టూరిజం కమిషనర్ వల్లూరి క్రాంతితో ఫోన్‌లో మాట్లాడారు. ఖిల్లా రోప్‌వే నిర్మాణానికి అవసరమైన నిధులను వెంటనే విడుదల చేసి, పనులు ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. ఖమ్మం మున్సిపల్ కమిషనర్‌కు స్పష్టమైన ఆదేశాలు ఖిల్లా రోప్‌వే నిర్మాణ పనులు పునాది స్థాయిలో వేగవంతం అయ్యేలా చూడాలని ఖమ్మం మున్సిపల్ కమిషనర్ కు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. రోప్‌వే కంపెనీ ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ చిన్నచిన్న సమస్యలు కూడా వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఎక్కడా పనులు ఆగకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఖమ్మం పర్యాటకానికి కీలక ప్రాజెక్టు చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఖమ్మం ఖిల్లా ప్రాంతానికి రోప్‌వే నిర్మాణం పూర్తయితే పర్యాటక రంగంలో కొత్త అధ్యాయం మొదలవుతుందని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు. రోప్‌వే ద్వారా ఖిల్లా ప్రాంతాన్ని సందర్శించే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని, దీంతో ఖమ్మం నగర ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతం లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి పూర్తి సహకారంఖమ్మం పర్యాటక రంగంలో మకుటంలా నిలిచే ఈ రోప్‌వే నిర్మాణానికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను ప్రభుత్వ పరంగా అందిస్తామని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు. రోప్‌వే కంపెనీ సీఈఓ రంజిత్ పక్రాసీకి పూర్తి భరోసా కల్పిస్తూ, పనులు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా ప్రభుత్వ యంత్రాంగం అంతా కలిసి పనిచేస్తుందని తెలిపారు. ఉపాధి అవకాశాలు .. స్థానిక అభివృద్ధిఖిల్లా రోప్‌వే ప్రాజెక్టు పూర్తయితే పర్యాటకుల సంఖ్య పెరగడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. హోటళ్లు, రవాణా, గైడ్ సేవలు తదితర రంగాలకు డిమాండ్ పెరిగే అవకాశముందని చెబుతున్నారు. ఖమ్మం నగరాన్ని పర్యాటక పటంలో ప్రత్యేకంగా నిలబెట్టే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఖిల్లా రోప్‌వే ప్రాజెక్టు భవిష్యత్తులో జిల్లాకు కీలక ఆర్థిక వనరుగా మారుతుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎదులపురం కాంగ్రెస్ అభ్యర్థిగా మలాది శిరీష నామినేషన్





**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన అభ్యర్థి**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 30 (అక్షరం న్యూస్)

ఏదులపురం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మల్లాది శిరీష తండ్రి మల్లయ్య నామినేషన్ దాఖలు చేశారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ ఉత్సాహంగా కొనసాగుతున్న వేళ, కాంగ్రెస్ పార్టీ తరఫున మలాది శిరీష పోటీలో నిలవడం స్థానిక రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. నామినేషన్ దాఖలు అనంతరం అభ్యర్థి మలాది శిరీష, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వార్డు అభివృద్ధి, ప్రజల సమస్యలు, మున్సిపాలిటీ అవసరాలపై విస్తృతంగా చర్చించారు. మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మలాది శిరీషకు కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఎదులపేదలపురం మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి ప్రాథమిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం అవసరమని, స్థానిక సమస్యలను పరిష్కరించే దిశగా కొత్త వార్డు అభ్యర్థులు పనిచేయాలని మంత్రి సూచించారు. మలాది శిరీష గెలుపు కోసం పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మలాది శిరీష మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదంతో గెలిచి వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. పేదల సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, యువతకు అవకాశాలు వంటి అంశాలను తన ప్రధాన లక్ష్యాలుగా పేర్కొన్నారు. మొత్తానికి, కాంగ్రెస్ పార్టీ తరఫున మలాది శిరీష నామినేషన్ దాఖలు చేయడం, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మద్దతు ప్రకటించడం స్థానిక రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని తీసుకువచ్చిందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

## నేడు పొంగులేటి ప్రచార హోరు

**•ఏదులాపురం మున్సిపాలిటీలో మంత్రి పర్యటన ఖరారు..**
**•వార్డుల వారీగా ప్రచార షెడ్యూల్ విడుదల..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 30 (అక్షరం న్యూస్)

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేడు (శనివారం) నుంచి ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో విస్తృతంగా పర్యటించనున్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన వార్డుల వారీగా పర్యటిస్తూ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. ఈ మేరకు మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పర్యటనకు సంబంధించిన వివరాలను శుక్రవారం రాత్రి ఓ ప్రకటనలో వెల్లడించారు. ఉదయం 07:30 గంటలకు 6వ వార్డులో పర్యటన ప్రారంభం కానుంది. అనంతరం 08:00 గంటలకు 5వ వార్డులో,08:30 గంటలకు 4వ వార్డులో ఆయన పర్యటిస్తారు. ఉదయం 09:00 గంటలకు 3వ వార్డు, 25వ వార్డుల్లో మంత్రి ప్రచారం నిర్వహించనున్నారు. కావున ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ఇన్ చార్జ్ లు, జోనల్ ఇన్ చార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని దయాకర్ రెడ్డి కోరారు. మంత్రి పర్యటన నేపథ్యంలో ఆయా వార్డుల్లో స్థానిక నాయకులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## నగేష్ ను అధిష్టానం పెద్దలు ఆశీర్వదిస్తే కార్పొరేటర్ గా గెలుపు ఖాయం

**•పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ, ఎంబీసీ చైర్మన్ జెర్పిట్ జైపాల్ లపై నమ్మకం ఉంది.**



శేరిలింగంపల్లి క్రైమ్ ప్రతినిధి జనవరి 30 నల్లగండ్ల డివిజన్లో నగేష్ ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆశీర్వదిస్తే భారీ మెజార్టీతో గెలిపిస్తామని పలు కాలనీల ప్రజలు అంటున్నారు. పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ, ఎంబీసీ చైర్మన్ జెర్పిట్ జైపాల్ నల్లగండ్ల డివిజన్ కార్పొరేటర్ బి ఫామ్ ఇప్పిస్తారని పూర్తి నమ్మకం ఉందని నగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పలు కాలనీలు, బస్తీలు, కుల సంఘాలు, పలువురు రాజకీయ మేధావులు సంఘీభావం తెలపడం ఎంతో సంతోషకరంగా ఉందని ఈ మేరకు తెలిపారు. నల్లగండ్ల డివిజన్ కార్పొరేటర్ గా ఒక అవకాశం ఇస్తే పూర్తి విశ్వాసం అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. ఇప్పటికే కేశవ్ నగర్ అధ్యక్షునిగా కొనసాగుతున్న నేను ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహాయ సహకారాలతో అభివృద్ధికి నోచుకుందని తెలిపారు. కార్పొరేటర్ గా నేను గెలిస్తే ప్రధానంగా మౌలిక వసతులు సిసి రోడ్లు, మంచినీటి వసతి, డ్రైనేజీ సమస్య, విద్యుత్తు సమస్యలు ఇలాంటివి ఏమీ తలెత్తకుండా ప్రజలకు సేవ చేస్తానని నగేష్ అన్నారు. నేను స్వార్థం కొరకు నల్లగండ్ల కార్పొరేటర్ పదవిని ఆశిస్త లేనని ఒక యువకునిగా నాకు అవకాశం ఇస్తే కాలనీలను, బస్తీలను అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ, ఎంబీసీ చైర్మన్ జెర్పిటి జైపాల్ నాపై నమ్మకం ఉంచి నాకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నల్లగండ్ల డివిజన్ బీఫామ్ ఇప్పిస్తారని వేడుకుంటున్నాను.

## పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల్లో 339 నామినేషన్లు దాఖలు



పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 30 అక్షరం న్యూస్;

పెద్దపల్లి మున్సిపాలిటీలో నిర్వహించనున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జనవరి 28 నుండి 30, 2026 తేదీల వరకు నామినేషన్ ప్రక్రియ కొనసాగిందని ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తెలిపారు. ఈ మూడు రోజుల వ్యవధిలో మొత్తం 201 మంది అభ్యర్థులు 339 నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు వెల్లడించారు. వివిధ వార్డుల వారీగా నామినేషన్ల సంఖ్య ఈ విధంగా ఉందన్నారు. వార్డు నంబర్ 7 నుంచి అత్యధికంగా నామినేషన్లు దాఖలుకాగా, 6, 11, 14, 10, 8, 9 వంటి వార్డుల్లోనూ ఎక్కువ సంఖ్యలో అభ్యర్థులు పోటీకి దిగినట్లు తెలిపారు. 4, 5, 12, 16, 19 వంటి వార్డుల నుంచి కూడా అభ్యర్థులు నామినేషన్ పత్రాలు సమర్పించినట్లు పేర్కొన్నారు. మొత్తంగా 36 ఎంట్రీల ద్వారా 339 నామినేషన్లు దాఖలయ్యాయని, నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా ముగిసిందని కమిషనర్ ఆకుల వెంకటేష్ స్పష్టం చేశారు. నామినేషన్‌ల పరిశీలన, ఉపసంహరణ అనంతరం తుది అభ్యర్థుల జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు.

## 20 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 30/ వైరా ( అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు నామినేషన్ దాఖలుచేశారు. వైరా వెటర్నరీ హాస్పిటల్ లోని రైతు శిక్షణ నామినేషన్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి శ్యాం బాబు మాట్లాడుతూ .. ప్రజాసేవలో ఉండి అనేక సేవా కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మన వైరా మున్సిపాలిటీలో తమ వంతు కృషిచేసి ప్రజాసేవ చెయ్యాలని ఆలోచనతో ముందు అడుగు వేస్తున్నాను నా ప్రయత్నానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దలు ప్రముఖులు సంఘాలు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోరుకునే ప్రజల అందరికీ తెలియజేస్తూ మీ అందరి సహకారం సపోర్టు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మీరు నేను మన ప్రతి అడుగు ప్రజల కోసం మన ప్రాంత అభివృద్ధి కొరకు మన అందరి ప్రయత్నం కొరకు 20వ వార్డు కౌన్సిలర్ గా అవకాశం కల్పిస్తారని కోరుకుంటున్నాను అని వరలక్ష్మి శ్యాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలోపలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆరవ వార్డుకు నామినేషన్ దాఖలు చేసిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కాపా చంద్రకళ



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 30 /వైరా ( అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు కు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రముఖ వైద్యురాలు లయన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సతీమణి డాక్టర్ కాప చంద్రకళ నామినేషన్ సమర్పించారు అభిమానులు. హాజరై తమ మద్దతును తెలియజేశారు. వైద్యురాలిగా లయన్స్ క్లబ్ ద్వారా సేవలందించి అన్ని వర్గాల ప్రజల నుంచి ఆదరణ పొందిన కాపా మురళీకృష్ణ దంపతులకు ప్రత్యేక గుర్తింపు ఉంది. క్లబ్బు ద్వారా అనేక సేవలందిస్తూ మురళీకృష్ణ దంపతులు ప్రజల సమస్యలపై అవగాహన, అందుబాటులో ఉండే సేవ మార్గం, ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా మెలగగలగడం వారికిబలంగా మారాయి. పార్టీతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధికి అవసరమైన పనులను ముందుకు తీసుకెళ్లే సామర్థ్యం వారి కి ఉందన్న నమ్మకం ప్రజల్లో వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి దృక్పథాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్రపోషించడానికి సిద్ధమయ్యారు .వార్డు లో మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా పని చేస్తానని వారు స్పష్టం చేస్తూ వస్తున్నారు. అన్ని వర్గాలను కలుపుకుంటూ, సమిష్టి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నవారి నాయకత్వం విజయపథంలో దూసుకుపోతుందనే అభిప్రాయం 6వ వార్డు ప్రజల్లో బలంగా వినిపిస్తోంది ఈ నామినేషన్ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కంటి హస్పటల్ నిర్వాహకులు ఉండ్రు శ్యాంబాబు తోటకూర శ్రీకాంత్ చింతలపూడి వెంకటేశ్వరరావు లగడపాటి ప్రభాకర్ రావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమెజాన్‌లోకి వస్తున్న నారీ నారీ నడుమ మురారి'



సంక్రాంతి కానుకగా విడుదలై, విజయం అందుకున్న కామెడీ ఎంటర్‌టైనర్ మూవీ 'నారీ నారీ నడుమ మురారి' ఓటీటీ విడుదల తేదీ తాజాగా ఖరారైంది. 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో ఫిబ్రవరి 4 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతోపాటు కన్నడ, తమిళం, మలయాళం, హిందీలోనూ ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతుందని సదరు సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. సంక్రాంతి బరిలోకి చివరిగా వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తింది. ఇద్దరమ్మాయిల మధ్య నగిలిపోయే వ్యక్తిగా హీరో శర్వానంద్ , హీరోయిన్లుగా సాక్షీ వైద్య, సంయుక్త ఆకట్టుకున్నారు. సీనియర్ నటుడు నరేశ్, సత్య, సునీల్, వెన్నెల కిశోర్ తమ మార్క్ కామెడీతో అలరించారు. వినోదాత్మక కథలపై తనకెంత పట్టుందో దర్శకుడు రామ్ అబ్బరాజు ఈ సినిమాతో మరోసారి నిరూపించారు. బీటెక్ చేసి ఆర్కిటెక్ట్‌గా పని చేస్తున్న కుర్రాడు గౌతమ్ (శర్వానంద్). నిత్య (సాక్షి వైద్య)తో ప్రేమలో ఉన్న తను.. ఇంట్లో వాళ్లను ఒప్పించి పెళ్లి పీటలెక్కాలని అనుకుంటాడు. ఈ పెళ్లికి తొలుత నిత్య తండ్రి రామలింగం (సంపత్ రాజ్) అడ్డు చెప్పినా.. తర్వాత అంగీకరిస్తాడు. ఆ పెళ్లి రిజిస్టర్ ఆఫీస్‌లో జరగాలని షరతు పెడతాడు. తప్పని పరిస్థితుల్లో దీనికి గౌతమ్ ఓకే అంటాడు. అలా పెళ్లికి దరఖాస్తు చేసుకున్నాక గౌతమ్‌కు ఓ అనుకోని చిక్కు ఎదురవుతుంది. దానికి, కాలేజీలో ప్రేమించిన దియా (సంయుక్త)కు ఉన్న సంబంధం ఏంటి? అసలు వాళ్లిద్దరూ ఎందుకు విడిపోవాల్సి వచ్చింది? ఈ రెండు ప్రేమకథల వల్ల గౌతమ్ తండ్రి కార్తీక్ (నరేశ్) - పిన్ని పల్లవి (సిరి హనుమంతు)ల దాంపత్య జీవితం విడాకుల దాకా ఎందుకు వెళ్లింది? అన్నది మిగతా కథ.

## జియో హాట్‌స్టార్‌లోకి 6న వస్తున్న రాజాసాబ్



ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో వచ్చిన ఫాంటసీ హారర్ కామెడీ చిత్రం 'ది రాజాసాబ్'. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జియో హాట్‌స్టార్ వేదికగా ఫిబ్రవరి 6 నుంచి స్ట్రీమింగ్ కానుంది. దేవనగర సంస్థానానికి ఒకప్పుడు జమిందారు గంగాదేవి (జరీనా వహాబ్). అంత గొప్ప నేపథ్యమున్నా తన మనవడు రాజు అలియాస్ రాజాసాబ్ (ప్రభాస్)తో కలిసి గంగమ్మగా సాధారణ జీవితం గడుపుతుంటుంది. తన నాన్నమ్మ అంటే రాజుకు ప్రాణం. వయసు ప్రభావం కారణంగా మతిమరుపు సమస్యలతో బాధపడుతూ ఉంటుంది గంగమ్మ. తనకు సంబంధించిన చాలా విషయాల్ని మరిచిపోయినా తన భర్త కనకరాజు (సంజయ్‌దత్)ని మాత్రం మరిచిపోదు. తనకు కలలో కనిపిస్తున్న తాతని ఎలాగైనా వెతికి తీసుకురమ్మని రాజాసాబ్‌ని కోరుతుంది. కానీ, కనకరాజే తనకున్న రకరకాల విద్యలతో నాన్నమ్మ, మనవడిని నర్సాపూర్ అడవిలోని రాజమహల్‌కి వచ్చేలా చేస్తాడు. ఒక దశలో ఇద్దరినీ చంపేయాలని కూడా అనుకుంటాడు. మార్మిక విద్యలెన్నో తెలిసిన కనకరాజుని రాజాసాబ్ ఎలా ఎదుర్కొన్నాడు? అసలు కనకరాజు గతమేమిటి?అతని లక్ష్యమేమిటి? రాజాసాబ్ జీవితంలోకి వచ్చిన ముగ్గురమ్మాయిలు భైరవి (మాళవిక మోహనన్), ÷-లబెస్సీ (నిధి అగర్వాల్) అనిత (రిద్ధి కుమార్) ఎవరు? తదితర విషయాలను సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.

## సూర్యకు అరుదైన ఫీట్ సాధ్యమేనా?

క్రికెట్ ప్రపంచంలో టీ20 ఫార్మాట్ అంటేనే ఒక రేంజ్ క్రేజ్ ఉంటుంది. అందులోనూ వరల్డ్ కప్ లాంటి మెగా టోర్నీలో టీమ్ ఇండియాను నడిపించడం అంటే అది ఒక అరుదైన గౌరవం. ఇప్పటివరకు మన జట్టును ముగ్గురు దిగ్గజ కెప్టెన్లు మాత్రమే ఈ టోర్నీలో లీడ్ చేశారు. ఇప్పుడు ఆ జాబితాలోకి మన మిస్టర్ 360 ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ అడుగుపెట్టబోతున్నారు. ఫిబ్రవరి 7న ముంబై వేదికగా అమెరికాతో జరిగే మ్యాచ్‌తో ఈ కొత్త ప్రయాణం మొదలవ్వబోతోంది. టీ20 వరల్డ్ కప్ చరిత్రలో భారత్ తరపున కెప్టెన్సీ చేయడం అంటే అది మామూలు విషయం కాదు. ఇప్పటివరకు 'తలా' ధోనీ, 'కింగ్' కోహ్లీ, 'హిట్ మ్యాన్' రోహిత్ శర్మ మాత్రమే ఈ ఘనత సాధించారు. ఇప్పుడు ఈ ముగ్గురి సరసన సూర్యకుమార్ యాదవ్ పేరు చేరబోతోంది. ఫిబ్రవరి 7న అమెరికాతో జరిగే పోరులో టాస్ వేయగానే.. భారత్‌ను వరల్డ్ కప్‌లో నడిపించిన నాలుగో కెప్టెన్‌గా సూర్య చరిత్ర సృష్టిస్తారు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న జట్టుకు నాయకత్వం వహించడం సూర్యకు ఒక పెద్ద సవాలే అని చెప్పవచ్చు.టీ20 వరల్డ్ కప్ లో భారత్ ప్రయాణాన్ని చూస్తే, ఎంఎస్ ధోనీ ఏకంగా ఐదు ఎడిషన్లలో (2007, 2009, 2012, 2014, 2016) జట్టును నడిపించారు. ఆయన సారథ్యంలోనే 2007లో భారత్ మొదటిసారి ఛాంపియన్‌గా నిలిచింది. ఆ తర్వాత విరాట్ కోహ్లీ 2021లో కెప్టెన్సీ బాధ్యతలు తీసుకున్నా, దురదృష్టవశాత్తు భారత్ సెమీస్ చేరలేకపోయింది. ఇక రోహిత్ శర్మ 2022లో సెమీస్ వరకు తీసుకెళ్లి, 2024లో అద్భుతమైన విక్టరీతో భారత్‌కు రెండోసారి కప్పు అందించారు. ఇప్పుడు ఈ లెజెండరీ కెప్టెన్ల వారసత్వాన్ని సూర్య ముందుకు తీసుకువెళ్లాల్సి ఉంది.ప్రస్తుతం సూర్యకుమార్ యాదవ్ ముందు ఒక అరుదైన అవకాశం ఉంది. ఒకవేళ భారత్ ఈసారి కప్పు గెలిస్తే.. ధోనీ, రోహిత్ తర్వాత టైటిల్ గెలిచిన మూడో భారత కెప్టెన్‌గా సూర్య నిలుస్తారు. విరాట్ కోహ్లీకి సాధ్యం కాని ఈ ఘనతను సూర్య సాధిస్తాడా అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. హోమ్ గ్రౌండ్ అడ్వాంటేజ్ ఉండటం, అలాగే 2024 విక్టరీ తర్వాత టీమ్ ఫుల్ ఫామ్‌లో ఉండటం సూర్యకు కలిసొచ్చే అంశాలు. బ్యాటర్‌గా ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సూర్య, ఇప్పుడు లీడర్‌గా తన సత్తా ఏంటో చూపించాలనుకుంటున్నారు. 2026 వరల్డ్ కప్ గనుక భారత్ గెలిస్తే, క్రికెట్ చరిత్రలో ఎన్నో 'ఫస్ట్ టైమ్' రికార్డులు మన పేరిట నమోదవుతాయి.

# కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణమే ధ్యేయం





జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

కుష్టు వ్యాధి మందులతో పూర్తిగా నయమవుతుంది..

కుష్టు వ్యాధిగ్రస్థులపై వివక్ష చూపొద్దు..

మహాత్మాగాంధీ మార్గదర్శకాలు పాటించడమే వారికిచ్చే ఘన నివాళి..

జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..


ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 30 (అక్షరం న్యూస్)

కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా ప్రతిఒక్కరు తమవంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చేపట్టిన జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా మహాత్మా గాంధీ వర్థంతి ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ మార్గదర్శనంలో నడవడమే ఆయానకిచ్చే ఘన నివాళి అన్నారు. మహాత్మా గాంధీ ని ఒక జర్నలిస్ట్ మీ జీవితం ద్వారా ఏం చెప్పదల్చుకున్నారు అని అడుగగా,

నా జీవితమే ఒక సందేశమని మహాత్మా గాంధీ అన్నారని తెలిపారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, వివక్షకు గురై ఎన్నో అవమానాలకు మహాత్మా గాంధీ గురయ్యారని అన్నారు. ఒక తెల్ల జాతీయుడు, మహాత్మా గాంధీ ని జాతి వివక్ష తో రైలు నుండి గెంటివేసినప్పుడు, సత్యానికి, న్యాయానికి మహాత్మా గాంధీ పోరాడారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, దండి సత్యాగ్రహం లాంటి ఎన్నో ఉద్యమాలతో హింసకు తావులేకుండా, అహింసా మార్గంలో స్వాతంత్ర్యాన్ని సాధించారన్నారు. కుష్టు రోగులకు సమాజంలో వివక్ష, ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి, వారికి ఆరోగ్యం, సమాజంలో వివక్ష తొలగించే విధంగా సబర్మతి ఆశ్రమంలో మహాత్మా గాంధీ సేవాలందించారన్నారు.కుష్టు వ్యాధి ఎవరి తప్పు కాదని, బాధితులను వివక్షకు గురిచేయవద్దని కలెక్టర్ అన్నారు. మందులతో పూర్తిగా నయమయ్యే జబ్బుని, కుష్టు రోగులకు సహాయంగా నిలవాలని అన్నారు. కుష్టు వ్యాధికి పూర్తి ఉచితంగా చికిత్స అందిస్తున్నామని, 12 నెలలు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని తెలిపారు. కుష్టు వ్యాధి లక్షణాలు, మచ్చలు ఏర్పడినప్పుడే, వెంటనే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలన్నారు. జిల్లాలో గుర్తించిన 74 మంది కుష్టువ్యాధిగ్రస్థుల ఉచిత చికిత్స అందిస్తున్నామన్నారు. అనుమానిత ప్రతిఒక్కరికి పరీక్షలు చేయాలన్నారు. స్పర్శ కుష్టు వ్యాధి ప్రచార కార్యక్రమాన్ని 30 జనవరి నుండి 13 ఫిబ్రవరి వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ అన్నారు.కుష్టు రహిత సమాజ నిర్మాణం, వ్యాప్తిని అడ్డుకోవడం, వ్యాధిగ్రస్తులపై ఉన్న కళంకాన్ని తొలగించి, వారికి గౌరవప్రదమైన జీవనాన్ని అందించడమే లక్ష్యంగా వెళ్ళాలన్నారు. కుష్టు వ్యాధిపట్ల ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయిలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేయాలన్నారు. కార్యక్రమంలో కుష్టు వ్యాధి నిర్మూలనకై అధికారులు, సిబ్బందిచే వాగ్దానం చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, అదనపు వైద్య ఆరోగ్య అధికారి డా. చందు నాయక్, ఉప జిల్లా వైద్య అధికారి డా. వేణు మనోహర్, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వైద్యాధికారులు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# వరంగల్ కాంగ్రెస్ భవన్‌లో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి దినోత్సవం





అహింస మార్గాన్నే కొనసాగిస్తాం

ఏఐసిసి కార్యదర్శి మీనాక్షి నటరాజన్.

వరంగల్ జిల్లా / జనవరి 30/ అక్షరం న్యూస్ -:

మహాత్మా గాంధీ వర్ధంతిని వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్ లోని కాంగ్రెస్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐసిసి కార్యదర్శి మీనాక్షి నటరాజన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వరంగల్, హనుమకొండ డిసిసి అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్, ఇనగాల వెంకటరామరెడ్డి ల ఆధ్వర్యంలో గాంధీజీకి ఘన నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ సత్యం, అహింస మార్గాలను అనుసరించి భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించడమే కాకుండా దేశ ఘన కీర్తిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పారని పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం పోరాడిన గాంధీజీ చూపిన అహింస మార్గాన్నే కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా పులి అనిల్ ఆధ్వర్యంలో గాంధీ చరకతో నూలును తయారు చేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గాంధీజీ స్వదేశీ ఆలోచనలకు ప్రతీకగా ఈ కార్యక్రమం నిలిచిందని నాయకులు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈవీ శ్రీనివాస్, జన్ను రవి, కమలోద్దీన్, గిన్నారం రాజు, జన్ను ఆదాం తదితరులు పాల్గొన్నారు. .



## రోహిత్ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టిన పాల్ స్టిర్లింగ్

టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, టీ20 ఫార్మాట్‌లో చాలా రికార్డులే క్రియేట్ చేశాడు. వీటిలో కొన్ని ఇప్పటికీ చెక్కు చెదరలేదు. అయితే హిట్‌మ్యాన్ ఇంటర్నేషనల్ టీ20ల నుంచి రిటైర్ అయిన దాదాపు రెండు సంవత్సరాల తర్వాత.. ఓ రికార్డు బద్ధలైంది. షార్ట్ ఫార్మాట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా రోహిత్ గతంలో హిస్టరీ క్రియేట్ చేయగా, ఇప్పుడు ఆ రికార్డును ఐర్లాండ్ కెప్టెన్, ఓపెనర్ పాల్ స్టిర్లింగ్ బ్రేక్ చేశాడు. 2007లో అరంగేట్రం చేసిన రోహిత్, 2024 టీ20 ప్రపంచ కప్ గెలిచాక రిటైర్మెంట్ అనౌన్స్ చేశాడు. కెరీర్‌లో మొత్తం 159 ఇంటర్నేషనల్ టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ మైల్‌స్టోన్ చేరుకోవడానికి రోహిత్‌కి 17 సంవత్సరాలు పట్టింది. అయితే నిన్న ఈ రికార్డును పాల్ స్టిర్లింగ్ బ్రేక్ చేసి.. కెరీర్‌లో 160వ ఇంటర్నేషనల్ టీ20 ఆడాడు. 2026 జనవరి 29న దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో యూఏఈ వర్సెస్ ఐర్లాండ్ మ్యాచ్.. పాల్ స్టిర్లింగ్ ు20 కెరీర్‌లో 160వది. ఆసక్తికరంగా స్టిర్లింగ్ కూడా తన ు20 కెరీర్‌లో 17వ సంవత్సరంలో ఉన్నాడు. రోహిత్ లాగానే, ఐర్లాండ్ టీమ్‌లో అతను ఇన్నింగ్స్ స్టార్ట్ చేస్తాడు. ప్రస్తుత సిరీస్‌లో యూఏఈతో మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఆ తర్వాత శ్రీలంకలో 2026 ు20 ప్రపంచ కప్ స్టార్ట్ అవుతుంది. అంటే ఐర్లాండ్ వరుసగా టీ20 క్రికెట్ ఆడుతుంది. దీంతో స్టిర్లింగ్ రాబోయే నెలల్లో రోహిత్‌పై తన ఆధిక్యం పెంచుకునే అవకాశాలు స్టిర్లింగ్ ఇప్పుడు టాప్ ప్లేస్‌లో ఉన్నప్పటికీ, ఈ రికార్డు ఎక్కువ కాలం నిలవకపోవచ్చు. ఎందుకంటే ఇప్పుడు ు20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు గతంలో కంటే చాలా ఎక్కువగా జరుగుతున్నాయి.

# వాస్తవ పరిస్థితులను బడ్జెట్ గుర్తించేనా?

హైదరాబాద్,జనవరి 30అక్షరం న్యూస్ -:
ఏటేటా బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వే ప్రవేశ పెట్టడం, దానిపై పెద్దగా పట్టింపు లేకుండా బడ్జెట్ ప్రవేశ పెట్టడం..తూతూ మంత్రంగా సాగిపోతోంది. దేశంలో వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని బడ్జెట్ ప్రతిపాదనలు రావడం లేదు. మూడో ఆర్థిక శక్తిగా ఎదగాలన్న మాటలకు చేతలకు పొంతన లేకుండా పోతోంది. నిజం చెప్పాలంటే ప్రజలను మభ్యపెట్టడబం తప్ప, వాస్తవాలను పాలకులు గ్రహించడం లేదు. ప్రపంచ ఆర్థిక మాంద్యం తరుముకు వస్తున్న వేళ దేశీయంగా దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదు. యువతకు చేతినండా పిన కల్పించడం, ధరలను అదుపు చేయడం, నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడం వంటి చర్యలను గుర్తించడం లేదు. అమెరికా వీసాల కట్టడితో మనదేశం నుంచి వెళుతున్న నిరుద్యోగులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. అక్కడా ఉద్యోగాల కల్పన అన్నది భ్రమగా మారింది. ప్రపంచంలో డాలర్ పతనం ప్రారంభం అయ్యింది. ఈ ప్రభావం భారత్‌పై తీవ్రంగా పడింది. ట్రంప్ సుంకాల కారణంగా మాన మార్కెట్లు కుదేలవుతున్నాయి. దీనిపైనా ముందస్తు వ్యూహం ఉండాలి. చెప్పాలంటే ప్రతికూల పరిస్థితుల్లో దేశం ముందుకు వెళ్లే ప్రయత్నాలు సాగాలి. మన ఉత్పత్తులను మనం ఉపయోగించే పరిస్థితి రావాలి. దేశంలోని యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా వస్తూత్పత్తిని పెంచుకోవచ్చు. ధాన్యం దిగుబబడులకు అనుగుణంగా మార్కెట్ లేదు. ఇవన్నీ కూడా బడ్జెట్‌లో ఎప్పుడూ చర్చించడం లేదు. ప్రస్తుతం అంటే ఫిబ్రవరి1న ప్రవేశ పెట్టే బడ్జెట్‌లో చర్చిస్తారా అన్నది చూడాలి. మనకున్న సహజ వనరులను, మానవనరులను ఎలా జోడించి వినియోగించుకోగలమో అన్న ప్రణాళిక లేకుండా బడ్జెట్ ప్రతిపాదనలు సాగుతున్నాయి. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని పరితపిస్తున్న భారత్ ఒకవైపు అవకాశాలు, మరోవైపు ముప్పులు పొంచివున్నట్లు జాతీయ ఆర్థిక సర్వే అభిప్రాయపడింది. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్న పరిస్థితుల్లోనూ భారత్ వచ్చే ఆర్థిక సంవత్సరంలో 7.4 శాతం వృద్ధిరేటు సాధిస్తుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. ముఖ్యంగా ప్రపంచాన్ని ఊపేస్తున్న ఏఐ విప్లవాన్ని అందిపుచ్చుకుంటే అమెరికా తర్వాత అత్యధిక ఏఐ లిటరేట్స్ ఉన్న భారతదేశం జీడీపీ పరంగా ఎక్కడికో వెళ్లిపోతుందని అంచనా వేస్తోంది. కంపెనీలన్నీ ఏఐ రంగంలో లక్షల కోట్ల డాలర్ల పెట్టుబడులు కుమ్మరించిన నేపథ్యంలో ఏమైనా తేడా వస్తే మొత్తం ప్రపంచ ఆర్థిక వ్యవస్థే 2008 తరహా సంక్షోభంలో కూరుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇలా జరిగే అవకాశం 10 నుంచి 20 శాతం వరకు ఉందని, దాన్ని విస్మరించలేమని చెప్పింది. అదే




జరిగితే మనుగడ పోరాటంలో భాగంగా మహామహా ఐటీ కంపెనీలు పెట్టే బడ్జెట్ కోతల్లో ప్రధానంగా సమిధలయ్యేది భారతీయవైట్ కాలర్ ఉద్యోగులేనని హెచ్చరించింది. ఏఐ అమల్లోకి వచ్చిన 2022 నుంచే రొటీన్ ఉద్యోగాల కోతలు మొదలయ్యాయని, ఆర్థిక సంక్షోభం ఖాయమైతే తీవ్రత ఊహించలేని విధంగా ఉంటుందని అప్రమత్తం చేసింది. కేంద్రం ఏఐ ఆర్థిక మండలిని ఏర్పాటు చేసి, ఉద్యోగాలను కాపాడుకొనే మార్గాలను అన్వేషించాలని పిలుపునిచ్చింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంటులో ఎకనామిక్ సర్వేను ప్రవేశ పెట్టారు. దీని ప్రకారం.. 2026-27 ఆర్థిక సంవత్సరం లో భారతదేశపు ఎకానమీ 6.8 శాతం నుండి 7.2 శాతం మధ్య వృద్ధి చెందుతుందని అంచనా వేశారు. ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం స్థిరంగా దూసుకుపోతుండటం విశేషం. మన దేశ సంభావ్య వృద్ధి రేటు సుమారు 7 శాతంగా ఉంటుందని సర్వే పేర్కొంది. దేశీయ డిమాండ్.. వృద్ధికి వెన్నెముక ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులు కొంత ఆందోళనకరంగా ఉన్నప్పటికీ, భారతదేశం అంతర్గత బలాలు ఆర్థిక వ్యవస్థను కాపాడుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వినియోగం పెరగడం, వ్యవసాయ రంగం మెరుగైన ప్రదర్శన కనబరచడం వృద్ధికి ప్రధాన కారణాలుగా మారాయి. అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. ప్రభుత్వం చేపట్టిన పన్ను హేతుబద్ధీకరణ చర్యల వల్ల సామాన్యుడి చేతిలో ఖర్చు పెట్టడానికి ఎక్కువ డబ్బులు మిగులుతున్నాయని, ఇది దేశీయ మార్కెట్లో వస్తువుల డిమాండ్ పెరగడానికి దోహదపడిందని సర్వే విశ్లేషించింది. అయితే అంతర్జాతీయ మార్కెట్లలో వచ్చే ఒడిదుడుకులను తట్టుకోగలిగేంత పటిష్టమైన బఫర్స్ భారత్ వద్ద ఉన్నాయని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేసింది. ఆర్థిక క్రమశిక్షణ పాటించడం వల్ల విదేశీ పెట్టుబడులు కూడా ఆశాజనకంగా ఉన్నాయని పేర్కొంది. సవాళ్లు , భవిష్యత్తు అంచనాలు వృద్ధి రేటు బాగున్నప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ట్రేడ్ ఫ్రాగ్మెంటేషన్, ఆర్థిక రంగంలో నెలకొన్న సున్నితమైన పరిస్థితులపై సర్వే హెచ్చరించింది. గ్లోబల్ మార్కెట్లలో వచ్చే మార్పులు మనపై కొంత ఆలస్యంగా ప్రభావం చూపే అవకాశం ఉందని, కాబట్టి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు , స్థిరమైన స్థూల ఆర్థిక విధానాలు మన దేశాన్ని ప్రపంచ ఆర్థిక పటంలో అగ్రస్థానంలో నిలుపుతాయని ఎకనామిక్ సర్వే ఆశాభావం వ్యక్తం చేసింది.

విద్యార్థులు ఏఐని విచ్చలవిడిగా వాడటం వల్ల ఆందోళన, కుంగుబాటు పెరిగి సమస్యను పరిష్కరించే సామర్థ్యాన్ని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. మొత్తంగా ఆర్థిక సర్వే ఆశాజనక సూచనలు చేసినా, క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ధ పరిస్థితి ఉంది. నిరుద్యోగం తాండవిస్తోంది. పేదరికం ఇంకా పెరుగుతోంది. వీటిని సమీక్షించాల్సిన అసవరం ఉంది. ఆ మేరకు బడ్జెట్‌లో ప్రతిపాదనలు రావాలి. సమస్యలను చర్చించి, అధిగమించే ప్రయత్నాలు చేపట్టాలి. అప్పుడే ఆర్థికంగా దేశం బలోపేతం కాగలదు.

# మహాత్మాగాంధీ 78వ వర్ధంతి..రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించిన రాష్ట్రపతి,ప్రధాని



## మహాత్ముడికి నివాళి అర్పించిన చంద్రబాబు

న్యూఢిల్లీ,జనవరి30 మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా రాజ్ ఘాట్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీసహా పలువురు ప్రముఖులు గాంధీకి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖులు, రిటైర్డ్ అధికారులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు కూడా పాల్గొన్నారు. రాజ్‌గాట్‌లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను. ఆయన విలక్షణ వ్యక్తిత్వం, విజయాలు మన దేశస్థులకు ఎల్లప్పుడూ సరైన మార్గాన్ని చూపిస్తూ ప్రేరణగా ఉంటాయి. అభివృద్ధి చెందిన, స్వావలంబన భారతదేశం కోసం మన సంకల్పానికి ఆయన చిహ్నంగా నిలుస్తారని తెలిపారు.మహాత్మా గాంధీ జీవితం నిజాయితీ, సత్యాగ్రహం, అహింసా మార్గదర్శకులు మరియు సామాజిక న్యాయం కోసం చేసిన ప్రేరణాత్మక ప్రయత్నాలతో గుర్తింపు పొందింది. ఆయన వ్యక్తిత్వం మరియు విజ్ఞానం యువత, ప్రజలకి సామాజిక సమతా, దేశభక్తి మరియు స్వావలంబన పట్ల ప్రేరణగా నిలుస్తాయి. కార్యక్రమంలో గాంధీకి ప్రత్యేక పుష్పాంజలి, ప్రతిమలకు పూల మాలలు, స్మరణీయ ప్రసంగాలు మరియు సంగీత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. భక్తులు, స్థానికులు, పర్యాటకులు కూడా భాగస్వామ్యమై, గాంధీ జీవితం, సూత్రాలు గురించి అవగాహన పెంపొందించుకున్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఎక్స్‌లో ట్వీట్ చేసారు.జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తున్నాను. అహింసా విధానంతో కోట్ల మంది దేశప్రజలను ఒక్కతాటిపై నడిపి స్వాతంత్యం÷-ర సాధించారు. గాంధీజీ బోధనలైన సత్యం, అహింస, శాంతి, సేవ అనే సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ నిత్యం పాటించాలి. స్వదేశీ, మహిళా సాధికారత, గ్రామ స్వరాజ్యం, పేదరిక నిర్మూలన వంటి గాంధీజీ ఆశయాలను నిజం చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేద్దామని అన్నారు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జాతిపిత మహాత్మా గాంధీకి నివాళు లర్పించారు. 'సత్యం తాత్కాలికంగా ఓడినట్టుగా కనిపించవచ్చు.. కానీ ఎప్పటికీ ఓడదు' అని చెప్పడమే కాక.. తన చివరి శ్వాస వరకు సత్యానికే అంకితమైన జీవితాన్ని గడిపిన మహనీయుడు మహాత్మా గాంధీ. నేడు జాతిపిత వర్ధంతి సందర్భంగా ఆయనకు మనస్ఫూర్తిగా నివాళులు' అని వైఎస్ జగన్ ట్వీట్ ద్వారా పేర్కొన్నారు. ఈ ట్వీట్ ద్వారా గాంధీజీ జీవితాన్ని, ఆయన బోధనలను జగన్ గుర్తుచేసుకున్నారు.



# శ్రీవారితో ఆటలాడడం మానుకోండి

- **లేకుంటే భూస్థాపితం కాక తప్పదు**
- **వైసిపికి మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరిక**

అమరావతి,జనవరి30 అక్షరం న్యూస్ -:
తిరుమల వేంకన్న స్వామితో పెట్టుకుంటే భూస్థాపితమేనని చరిత్ర చెబుతోందని ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్ తెలిపారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడడమే గాకుండా దానిని బుకాయించే ప్రయత్నాలు మానుకోవాలని ఆయన వైసిపి నేతలను హెచ్చరించారు. ఇప్పుపికే భక్తులు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ఇప్పటికే అసెంబ్లీ స్థానాలు 151 నుంచి 11కు పడిపోయిన వైసీపీకి ఇదొక ఉదాహరణ అని ఆ పార్టీ నేతలకు ఆయన గుర్తుచేశారు. ఇకనైనా దేవుడితో ఆటలాపితే వాళ్లకే మంచిదంటూ హితవు పలికారు. శుక్రవారం రాజధాని అమరావతిలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ..చేసిన మహా పాపాన్ని కప్పి పుచ్చుకునేందుకు వైసీపీ నేతలు చేస్తున్న విష ప్రచారాన్ని ప్రజలంతా చూస్తున్నారని పేర్కొన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం పదే పదే తిరుమల శ్రీవారినే టా÷-గ్గ÷ట్ చేయటానికి కారణాలేమిటంటూ వైసీపీ నేతలను సూటిగా ప్రశ్నించారు. గతంలో వైఎస్ఆర్ సైతం ఏడుకొండలను ఐదు కొండలంటూ భక్తుల మనోభావాలు దెబ్బతీశారని గుర్తు చేశారు. తిరుమల కల్తీ లడ్డూపై సాక్షి ఛానల్ ఇచ్చిన క్లీన్ చిట్‌ను ప్రత్యేక దర్యాప్తు సంస్థ(సిట్) ఇచ్చినట్టుగా వైసీపీ ప్రచారం చేసుకోవటం సిగ్గుచేటని ఆయన అభివర్ణించారు. తిరుమల శ్రీవారిపై వైఎస్ జగన్ అండ్ కో ఎందుకింత కక్షగట్టిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై దర్యాప్తు చేసిన సిట్ పూర్తి స్థాయి నివేదిక వస్తే.. వైసీపీ నేతలకు
గుండెపోటులు వస్తాయని సుభాశ్ జోస్యం చెప్పారు. వైఎస్ జగన్‌కు డిక్లరేషన్ ఇవ్వకుండా ఆలయానికి వెళ్లటం, ప్రసాదాన్ని తక్కువ చేసి మాట్లాడటంతో పాటు గుడికి వెళ్లకుండానే సెట్టింగులు వేసుకోవటం అలవాటుగా పెట్టుకున్నారంటూ వాసంశెట్టి మండిపడ్డారు. టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మనుషులు.. తిరుమలలో ఖాళీ మద్యం బాటిళ్లు పెట్టి అడ్డంగా దొరికారని విమర్శించారు. కల్తీ జరిగిందని సిట్ నివేదికలో నిర్ధారణ అయినా సంబరాలు చేసుకోవటానికి సిగ్గుందా? అంటూ వైసీపీ నేతల తీరును ఎండగట్టారాయన. దేశభక్తి లేదని ఎలాగూ తెలిసిందేనని.. తిరుమల తిరుపతి దేవస్థానం అంటే ఎందుకంత కోపమో చెప్పాలంటూ మాజీ సీఎంను మంత్రి ప్రశ్నించారు.

# బంగారం ధరల్లో ఒడిదుడుకులు

- **ఒక్కరోజులోనే 5లక్షల కోట్లకు క్రాష్**
- **సాయంత్రానికి తిరిగి పుంజుకున్న మార్కెట్**



న్యూఢిల్లీ,జనవరి30అక్షరం న్యూస్ -: ప్రస్తుతం ఎక్కడ చూసినా బంగారం, వెండి ధరలపై చర్చ సాగుతోంది. అనూహ్యంగా అడ్డూఅదుపుల లేకుండా పెరుగుతున్న ధరలు ఎందాక పోతాయా అన్న ఆందోళన కనిపిస్తోంది. సామాన్యుల నుంచి బడా ఇన్వెస్టర్లు, వ్యవస్థాగత మదుపర్ల వరకూ అన్ని వర్గాల వారినీ పసిడి ధరల పరుగు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఏ రోజు ధర ఎంత పెరుగుతుందో? ఎంత తగ్గుతుందో? అసలు పసిడిపై పెట్టుబడికి ఇది సరైన సమయమో కాదో తెలియక సామాన్యుల తలకిందులవుతున్నారు. అయితే, చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా గురువారం బంగారం మార్కెట్ విలువ తీవ్ర హెచ్చుతగ్గులకు లోనైంది. అంతర్జాతీయ అనిశ్చితులతో గత కొన్ని రోజులుగా అసాధారణంగా పెరుగుతున్న బంగారం ధర.. గురువారం రాత్రి అనూహ్యంగా ఒడుదొడులకు లోనై,గంటల వ్యవధిలో దారుణంగా ఊగిసలాడింది. కేవలం
ఒక ట్రేడింగ్ సెషన్‌లోనే పసిడి మార్కెట్ విలువ ఏకంగా 5.5 ట్రిలియన్ డాలర్ల హెచ్చుతగ్గులకు గురైందంటే.. ప్రపంచ కమొడిటీ మార్కెట్ల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు..! ఒక్క రోజులో బంగారం మార్కెట్ విలువ ఈ స్థాయిలో మార్పులు రావడం చరిత్రలో ఇదే తొలిసారి. ని స్టాక్ మార్కెట్ వ్యవహారాల కామెంటరీ వేదిక 'ది కొబేసీ లెటర్' నెట్టింట పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. ది కొబేసీ లెటర్' చేసిన ట్వీట్ ప్రకారం, గురువారం ఉదయం అమెరికా కాలమానం ప్రకారం 9.30 గంటల నుంచి 10.25 గంటల మధ్య బంగారం మార్కెట్ విలువ ఒక్కసారిగా 3.2 ట్రిలియన్ డాలర్ల మేర పడిపోయింది. ఆ తరువాత క్రమంగా కోలుకుని మార్కెట్స్ క్లోజ్ అయ్యే సమయానికి కనిష్ఠ స్థితి నుంచి 2.3 ట్రిలియన్ డాలర్ల మేర ఎగబాకింది. అంటే.. ఒక్క సెషన్‌లోనే బంగారం మార్కెట్ క్యాపిటలైజేషన్ హెచ్చుతగ్గుల విలువ 5.5 ట్రిలియన్ డాలర్లను చేరింది. బంగారానికి ఉన్న వాస్తవ డిమాండ్‌కు మించి ధరల్లో ప్రస్తుతం హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. భౌగోళిక అనిశ్చితులు, డాలర్ బలహీనత, అమెరికా వడ్డీ రేట్లపై అనిశ్చితి వంటి వాటితో పాటు ఇతర కీలక అంశాలు ధరలను ప్రభావితం చేస్తున్నాయని అంటున్నారు. ముఖ్యంగా వ్యవస్థాగత మదుపర్లు కమోడిటీ మార్కెట్స్‌పై దృష్టిపెట్టడం, ఆల్గోరిథమ్-ఆధారిత ట్రేడింగ్ పెరగడం, బంగారం హెచ్చుతగ్గుల ఆధారంగా డెరివేటివ్ మార్కెట్స్‌లో కూడా ట్రేడింగ్ అధికమవడంతో పసిడి ధరలు అంచనాలకు మించి హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి.
పసిడితో పాటు వెండి, ఎ÷-లాటినమ్, పెలాడియం వంటి విలువైన లోహాలన్నీ ఇదే స్థాయిలో ఒడిదుడుకులకు లోనుకావడం కమోడిటీ మార్కెట్స్‌లో ఒత్తిడికి సూచిక అని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా బంగారం ధరలకు ఈ ఏడాది బ్రేకులు ఉండకపోవచ్చని ప్రముఖ కన్సల్టెన్సీ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేస్తోంది. అంతర్జాతీయ మార్కెట్స్‌లో ఔన్స్ మేలిమి బంగారం ధర 6 వేల డాలర్ల మార్కు దాటొచ్చనేది మెజారిటీ మార్కెట్ విశ్లేషకుల అంచనా. భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్యయుద్ధాల నేపథ్యంలో కరెన్సీ స్థిరత్వంపై ఆందోళనలు, ద్రవ్యోల్బణ భయాలు, వడ్డీరేట్లపై అస్పష్టత వంటి అనేక కారణాలతో ఈ మధ్య మదుపర్లు బంగారం, వెండి లోహాల్లో పెట్టుబడులను సురక్షిత సాధనంగా భావించారు. దీంతో వీటి ధరలకు రెక్కలొచ్చాయి. అయితే, గరిష్ఠాల వద్ద సంస్థాగత మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో గురువారం వీటి విలువ ఒక్కసారిగా తగ్గింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609